

శ్రీ కనకదుర్గాంబాయై నమః.

జీవ బ్రహ్మైక్య రాజయోగ సారామృత గ్రంథమును,

మంజరీ ద్విపద,





బ్రహ్మశ్రీ, పరితాప - వెంకటేశ్వరకవిగారిచే

రచియింపఁబడి,

శ్రీ సచ్చిదానంద[illegible]పనివారిచే,

చెన్నపురి చూళై

శ్రీ భారతి ముద్రా యంత్రమున ముద్రించి

ప్రకటింపఁబడియె.

మొదటి కూర్పు: 4,000.

20-4-1928.

[దీని వెల, 4-అణాలు.

వి. పి. ఖర్చులు ప్రత్యేకము.

ఈ గ్రంథకర్త రచియించిన గ్రంథములు.

		రూ. అ.
1.	"జీవ బ్రహ్మైక్య రాజయోగ సారామృతము" ఆంధ్ర భాష మొదటినుండి చివరవఱకు 1246-పుటలును, 48-పటములును గలది కాలికోబయిండు - -	4—4
2.	"జీవ బ్రహ్మైక్య వేదాంతరహస్యము" ద్రావిడభాష-	4—0
3.	డిటో ఇంగ్లీషు మొదటిభాగము - - -	2—8
4.	శ్రీ కృష్ణార్జున సంవాదరూపముగా వ్రాయఁబడిన శ్రీ భగవద్గీత ద్రావిడభాష నాలుగవకూర్పు - -	2—4
5.	శ్రీ కబీర్ దాస్ చరిత్రము ద్రావిడభాష మూడవకూర్పు	2—4
6.	మనోవేగము నిలిపిచూపుట ఇంగ్లీషు - -	0—4
7.	పై ఆంధ్రగ్రంథమును మంజరీ ద్విపదగా, ప్రతాప వెంకటేశ్వర కవిగారిచే ఆంధ్రభాషలో వ్రాయఁబడినది. 100 పుటలును, రెండు పటములును గలది -	0—4
8.	పూజలకు కావలసిన మంచి సువాసనగల అగరుబత్తీలు. ఇవి మూలిక దినుసులతో చేయఁబడి $1\frac{1}{4}$ గంటసేపు వెలుగునది వంద (100-కి) - - - -	2—0
9.	ఈ గ్రంథకర్త మూడు నెలలు పదమూడు దినములవఱకు యోగసమాధియందుండి వెలువడినవెంటనే పూజకుగాను తీయించిన 12×10-అంగుళములపొడుగు, వెడల్పుగల గొప్పపటము. ఇది వి. పి. లో పంపుటలేదు. ముందుడబ్బు రూ. 1-0-0 పంపువారలకు మాత్రమే రిజిస్టరుద్వారా ఫోటో పంపఁబడును. వీరలకు మరి వేరు పోస్టుఖర్చులు లేవు - - - -	1—0

వలయువారు క్రింది చిరునామాకు వ్రాసికొనవలయును:—

☞ **శ్రీ సచ్చిదానందర్ కంపెని,**

పెరంబూరు బారక్సు, చెన్నపురి.

పీఠిక.

కడపజిల్లా గడికోట ఆశ్రమవాసులగు శ్రీ పరమహంస సచ్చిదానంద యోగీశ్వరులవారిచే, "జీవబ్రహ్మైక్య వేదాంతరహస్య" మనెడు యొక అపూర్వమైన గ్రంథము ద్రావిడభాషలో తొమ్మిదికూర్పులవరకు అచ్చొత్తింపబడి యిరువదిమూడువేల ప్రతులు విక్రయింపబడియున్నవి. ఇది అపూర్వమైనగ్రంథము కానిచో యిన్నికూర్పులు ముద్రణమైయుండజాలవు. ద్రావిడదేశమునందుండు ఒక్కొక్క చిన్నగ్రామమునందును యీ ద్రావిడగ్రంథము వ్యాపించి విశేష ప్రసిద్ధికెక్కియున్నది. అట్టి యుత్కృష్టమైన గ్రంథము యిప్పుడు, "జీవ బ్రహ్మైక్య రాజయోగ సారామృత" మను నామముతో ఆంధ్రమున రెండవకూర్పుగా, ముద్రణమైయున్నది. ఈ గ్రంథములో, మనోలయముచేయు విషయమునుగురించి విశేషముగా బోధింపఁబడియున్నది. మనస్సుయొక్క రూపము వాయువాంశమని జెప్పి ఈ మనస్సునకు కెరటములలో (అలలలో) బుట్టు చిన్న చిన్న బుగ్గలు, తుంపరలు, బుడగలు మొదలగువాటిని దృష్టాంతముగా జూపెట్టి, మనోవేగమును నిలుప ననేక ఉపదేశములను ఉపదేశించియుండుటయే గాక, బాలురు బాలికలుసహా అతిసులభముగా ప్రాణాయామాభ్యాస సాధనచేయునటుల మిక్కిలి సులభశైలిగాను, తేటతెలుగుగా నీ గ్రంథమును వ్రాసియున్నారు. ఇట్టి అపూర్వమైన గ్రంథము యిదివరలో నెవరును జూచియుండజాలరు. ఇంతియెగాక, ఈగ్రంథకర్త పూర్వజన్మమునందు క్రైస్తవ శరీరమెత్తి ఉపదేశిగాయుండినదానిని తన యోగదృష్టిలో దెలిసికొనిరి. దానిని "జీవ బ్రహ్మైక్య రాజయోగ సారామృత" గ్రంథమునందు విపులముగా వ్రాసియున్నారు.

ఇంతియెగాక, పైయోగీశ్వరులవారు 3-నెలలు, 13-దినముల వరకును యోగసమాధిలో యుండినపుడు నచట తా మనుభవించిన విష

యములంతయు రెండవకూర్పు "జీవ బ్రహ్మైక్య రాజయోగ సారామృత" గ్రంథములో విపులముగా దెలిపియున్నారు. ఈ గ్రంథము యొక్క సారాంశములనెల్లను యీపీఠికలో వ్రాయుట కలవికాదు. కనుక, "జీవ బ్రహ్మైక్యములోనున్న కొన్ని అంశములను మాత్రమే మంజరీద్విపదగా వ్రాసి వెల్లడిచేయుచున్నాను. ఇట్టి గ్రంథమును ప్రతి స్త్రీయును, పురుషుడును అత్యావశ్యకముగా జూచి దానియం దుపదేశించియున్న ఉపదేశములను చదివి అందు చెప్పియున్నప్రకారమే సాధనముచేయుచు వచ్చినచో అట్టివారలకు మోక్షమనెడి గొప్ప సామ్రాజ్యపదవి తప్పక లభించుట క్రావంతయు సందేహములేదు. ఈ గ్రంథమునకు దృష్టాంతముగా జూపెట్ట అద్వైతరూపమున ద్రావిడ భాషలో ఆరు అధ్యాయములవఱకు, శ్రీ కృష్ణార్జున సంవాదరూపముగా వ్రాయఁబడిన శ్రీ భగవద్గీత నాలుగవ కూర్పువఱకు విక్రయింపబడియున్నది. ఈ భగవద్గీత "శీఘ్రకాలములోనే ఆంధ్రభాషలో వెలువడబోవుచున్నది." "ఈ గీతయొక్క సారాంశమును" "జీవబ్రహ్మైక్య రాజయోగ సారామృత" గ్రంథములో నచ్చటచ్చట దృష్టాంతముగా చూపెట్టియున్నారు. ఇదివరలో ననేకులు వ్రాసియున్న గీతలకంతయు యిది మిక్కిలి శ్రేష్ఠముగానుండును. గనుక, ఈ గీతనుకూడా ప్రతివారును అత్యావశ్యకముగా చూడవలసినదేను సుమా!

ఇట్లు విన్నవించు
బుధజన విధేయుడు,
ప్రతాప వేంకటేశ్వర కవి,
వాణీ ముద్రాక్షరశాల, బెజవాడ.

విషయసూచిక.

గ్రంధకర్త యోగసమాధి అనుభవము.

ఇదిగో! యెదుటనున్న యీచాయపటము
సదయులౌ యోగీంద్ర సచ్చిదానందు
లరువదిమూడవ యబ్దమ్ము వయసు
వరలుచుండెడి వేళ వరయోగశక్తి
పోడిమిమైగాంచ బుద్ధిదలంచి
మూడునెలల పదమూడు దినముల
వరకన్నపానముల్ వర్జించి యోగ
పరతంత్రులై రేయి పగ్లునుకూడ
నిష్ఠయందుండంగ నిజరూపుమార
శ్రేష్ఠమైయొప్పు శారీరబలమ్ము
ఘనముగ శుష్కించి గడ్డమ్ము పెరిగి
మునుపున్నరూపమ్ము పూర్తిగామారి
యున్నట్టితరి తీసి యుండగాఁబడియె;
క్రన్నన వీరు యోగ సమాధియందు
నెటులకూర్చుండెనో నేమేమిగనెనో
పటుతరానందమ్ము బడసిన దెటులో
బాగుగ శ్రీజీవ బ్రహ్మైక్యరాజ
యోగసారమ్ములో నొప్పగాకూర్చి
రెండవకూర్పు ముద్రించె; నందునను
నందురహస్యమ్ము లొక్కప్పుడేని
కనివిని యెఱుగని కారణమ్మునను
జనులెల్లతా మవశ్యమ్ముగాజదివి
జీవబ్రహ్మైక్య విశేషముల్ దెలియ
గావచ్చు మోక్షమ్ము గాంచగావచ్చు.

శ్రీ కనకదుర్గాంబాయైనమః.

జీవబ్రహ్మైక్యసార మంజరీ ద్విపద.

శ్రీ పరమహంస సచ్చిదానంద యోగీశ్వరులవారి ఛాయాపట విషయము.

(సింహేంద్రి మధ్యరాగ లేక, దేవగాంధారి–చాపుతాళము)

ఇచ్చోటఁగలయట్టి యీ ☞ చాయపటము
సచ్చరితుఁడైన సచ్చిదానంద
యోగీశ్వరుం డర్వ దొక్కటి యేట
యోగసాధన నీడి యున్నట్టి వేళ
తీయించిరిప్పు డీ తీరుగనుంట
కీయెడ వివరింతు హేతువున్ గనుడు
మూడుసంవత్సరములు దేశమెల్ల

పీడక చరియించు వేళల యందు
ఆయా స్థలముల యోగాభ్యాస మెలమి
జేయ సౌకర్యంబు సిద్ధింపకుంట
యోగసాధన జేయు టొక్కింతమాన
బాగైన యారోగ్య పదవి నశించి
తనువు స్థూలంబౌచు దనరె; కేశములు
కనుపించె నరసిన గతి తెల్లగాను;
అల యోగి రోమమ్ము లావంత యేని
తెలుపెక్క వంచును తెల్పు శాస్త్రమ్ము
కాన వీరంతట కాల్యకృత్యముల
కైన బయటరాక గదియందె యుండ
స్నానపానమ్ముల సౌకర్యమునకు
మాననీయంబైన మందిరమందు
గదినొకండు గైకొని కడక మూణ్ణెలలు
పదుమూడు దినములు వసియింపఁజాలి
నడిరేయిని విసర్జనమ్ముల కేగి
వడి స్నానమాడియు వచ్చి కూర్చొనియు
జలమాత్రమున ప్రాణసంరక్షణమ్ము
సలుపుచు యోగంబు సాధన జేయ
నరసిన రోమముల్ నల్లురంగుకును
వరుసగా మారెను బహువింతగాను
యీ మెయి వెంట్రుక లిట్టులౌటకును
స్వామివారలు తన స్వానుభవంబు
తేటతెల్లముగాగ తెల్పిన విధము

పాటించి వివరింతు బహుశ్రద్ధ వినుడు
పరమగోప్యంబౌచు భద్రమ్ము లౌనగ
వరలు ప్రాణాయామ పద్ధతి నెల్ల
యీ పొత్తమందున నెట్టులుండెడినో
ఆ పథమ్మునె తాము యాచరించిరిగ
పరిశుద్ధమైనట్టి బయలు వాయువును
తరచుగా నాసికా ద్వారమ్ము వలన
శ్వాసగాపీల్చుట సహజమ్మె యట్టి
శ్వాసగాబీల్చిన వాయువు నెల్ల
కడుపులో కుంభించి కాసంతసేపని
విడువంగరాదుగా వెలుపలి, కటుల
సముల కొలందిగా సాధనజేయ
క్రమముగా కుంభించుగాలియు కాలి
బొటన వ్రేలాదిగా పూర్ణమైయొప్ప
పటుతర తనువున బ్రహ్మకపాల
పర్యంతమును ప్రాకి, భయమూని యుండి
చౌర్యంబొనర్చిన జనుని విధమ్ము
వడి మూడుకోట్ల యేబది లక్షలగుచు
నడరు రోమమ్ముల కైన ద్వారముల
పరుగులెత్తుకవచ్చి బయటకు జేరు
సరగుననావచ్చు సమయమ్మునందు
రైలుపోయెడివేళ ప్రక్కల నున్న
శాలలు మిద్దెలు సౌధమ్ములెల్ల
అదరుచుండెడిరీతి ఆ వాయువునకు

కదలియు దేహంబు కంపంబు నొందు
ఆవేళ తనువున కధికశ్రమ యగు
ఆవేదనసహించ నౌను ఓర్పునను
అటులోర్చుకొనియుండ నా వాయు వెలమి
పటుతర రోమకూపమ్ముల యందు
చరియించు నరయు కేశమ్ములనెల్ల
వరుస నల్లనికాంతి బడయంగ జేయు
కాన వృద్ధులుకూడ ఘన యౌవనులుగ
కానుపింతురుగాదె కడు నబ్బురముగ
దీనిని మనస్వామి తేటతెల్లముగ
స్వానుభవమ్మున బాగుగ గాంచి
జనులకు నీ రహస్యంబు చాటంగ
మనమున దలపోసి మరితాను వ్రాసె
కాని శాస్త్రములెల్ల గాలించి వెదుక
కానుపింపదు సుండి కాసంతయేని;
పై రీతి నాత్మీయ పలిత కేశములు
వారక నల్లని వన్నెకు రాగ
తనరూపుమారంగ తన చాయపటము
కనుపింపజేసెను గాంచుడి తొలిని
ద్రవిడయోగీంద్రులు ద్రవిడగ్రంథముల
కవనమ్ముగావ్రాయ గల్గిరేమనిన
"నిలను ప్రాణాయామ మెట్టి ముసలియు
సలిపినచో జరక్ష సమయంగ జేసి
బాలురవలె రూపు బడయును" రనుచు

ఆలీల లిఖితమౌ నాపల్కులెల్ల
సూనృత మే యంచుచూపెట్టుటకును
మానసంబున నెంచి పాతికవంతు
తనరోమములకున్న ధావళ్య ముడిగి
ఘనమైన నల్లనికాంతితో మెఱయ
యీచాయపటము దా నిట్టులందరికి
గోచరింపగ జేసె గోర్కెతో గనుడి
యీరీతి మహిమమ్ము లీ జగమ్మునను
ధీరత జూపుట తెలియమెన్నడును
అడుగుపాడవు గల్గి యంగుళా ల్పదియు
వెడలుపు నొప్పంగ వెలయుమేల్పటము
పూజింపగా నెంచు పుణ్యమూర్తులకు
రాజితంపు ఫోటోను కరియమ్ముకిచ్చెదరు.

శ్రీ సచ్చిదానంద యోగీశ్వరుల వారు యోగసమాధియందుండిన స్వానుభవములను వెలుపరచుట.

మనయోగి యోగసమాధియందుండ
గను చిన్నగది నొందు గైకొనెననుచు
ఇంతకుమున్ను లిఖించితిగాదె

అంతట వారల స్వానుభవంబు
యీరీతి ప్రకటించి రింపుతో గనుడి
వీర లాగదిలో ప్రవేశించుటాది
రేయి వేళను తాను రెండుగంటలకె
బాయక స్నానంబు ప్రతిరోజుచేసి
అల్ల ప్రాణాయామమాది యోగములు
నుల్లంబు రంజిల్ల నొనరించుచుండ
యోగసాధన జేయ నుంకించు వేళ
బాగుగ నొకనిమ్మపండంత వెన్న
ఆరగించుచునుండు నది యేల ననిన
వారక యోగమ్ము వలన జనించు
యోగాగ్నితీవ్రత్వ ముపశాంతి జేసి
బాగుగా నారోగ్య భాగ్యదంబనుచు
ఆరీతి వెన్న దా నారగించియును
క్షీరమ్ము నిశియందు చిక్కని కతన
తా సాధనమొనర్ప తత్పరుండగుచు
శ్వాస నాఘ్రాణించు సమయమ్మునందు
మూడుగుక్కల నీరమును గ్రోలుచుండు
వాడుకయుం గద్దు వాస్తవమ్ముగను
అంతట యుదయమ్ము నారుగంటలకు
సంతసమ్మున నిత్య సాధనమ్మునకు
గుక్కలు మూడింటి గ్రోలు క్షీరమ్ము;
ఒక్కొక్క నాసిక నూపిరిపీల్చి
పిమ్మట వాయువు పేరుగు ఖండగను

నిర్మలంబుగలోన నిల్పంగ జాలి
ఆ వాయు వొక్కింత నైన వెల్పలికి
బోవంగనీయక మునుకొని తాను
ఎంత లెక్కింపంగ నెంచియుండెడినో
అంతదనుక శ్వాస మట్టులే నిల్పి
లెక్కించి శ్వాసను రేచించునపుడు
చక్కగా నాత్మీయ శ్వాసను నాలు
గంగుళాల్ రేచించి యటుబీల్చి నాలు
గంగుళమ్ములవీడి యట్టులే సరిగ
రేచించి శ్వాస పూరించుచు నిట్టు
లాచరించుచు నిష్ఠ నందంగ వలయు
ప్రేవునిండగ గాలి బీల్చికుంభించ
నావంత క్షుద్బాధ నందగాబోరు
ధీయుతు లిద్దాని తేట తెల్లముగ
వాయు భక్షణయంచు పల్కుచుందురుగ
మనయోగి చంద్రుఁ డీమాదిరిగాను
అనుదినమ్మును క్షీర మారగించుచును
గాలిని గ్రోలి యోగమ్మునువీడి
లీలగా పగలు పండ్రెండుగంటలకు
యాపిల్ఫలంబులో నర్ధభాగమ్ము
సాపడి తక్కిన సగము రాతిరిని
ఆరగించేచే యోగ మందు తా గన్న
సారమ్ము వివరించె శ్రద్ధతో గనుడి
వారు పద్మాసనవ్యావృతినుండి

వారక యోగ మభ్యాసమ్ము జేసి
యూరకే కూర్చుండి యుండిన వేళ
వారలమనము యేవస్తువుపైన
జేరక, వాయువుచే కొట్టబడక
స్ఫారవిద్యుత్కాంతి సమమైనప్రభను
స్థిరత ప్రకాశించే దీపమ్మువలెను
స్థిరముగా నుండి విశేషమైన
యానందముగనుండు నట్టియానందమ్ము
యానె వాకుర్వ్వంగ నౌనెవారియంగ
ఇట్టిసౌఖ్యమ్మును నిందారిదులైన
యెట్టివేళలను వహించగా గలరె
కారణంబేమన్న కామ్యంబుకోరి
వారు యజ్ఞాదుల్ను వందలుజేసి
ఆపుణ్యమహిమను నా దేవలోక
మహాపదమ్మునుజెంది రక్షించునుంట
సూచికాగ్రంబంత సుఖమైనగాని
నోచేరువారంచు నుడువంగవచ్చు
ఆ పుణ్యముండెడి నంతమాత్రమ్మె
ఆపదంబులనుంచు రావల మరల
పుణ్యంబుక్షీణించి పోవగా భువిని
గన్యుడౌ యోగిగాగను జనియించి
ఆ సుఖమ్మును గాంతురంచు స్పష్టముగ
యేసందియము లేకనే చెప్పవచ్చు
ఉపవాసములతోడ నుండి సుక్కినను

జపములు తపములు చాలచేసినను
యీవిధసౌఖ్యమ్ము నించుకేనియును
యేవారలందరు దృఢముగా ననుచు
మన యోగివర్యులు మనకు బోధించె
మనసు సుస్థిరమైన మార్గమందుంచ
యోగసాధనజేయు టొక్కటే యనుచు
బాగుగ వారలు వాక్రుచ్చుచుండె
ఐకకంఠ్యముగాగ నలయోగమహిమ
శ్రీకృష్ణపరమాత్మ జెప్పెను గీత
ఇంక పూర్వులుగూడ నెందరేనియును
శంకలేకయె దీని చాటియున్నారు
మనస్వామి యోగసమాధియందుండి
కనినట్టి యానందగరిమంబునెల్ల
స్వానుభవంబౌట చక్కగా దెలిపె
దానిని వివరింతు తగశ్రద్ధ వినుడు
అలసమాధిని నున్న యట్టికాలమున
గలిగినయానందగరిమంబు దెల్ప
అలవిగా శక్తిలే దనుచు వచించి
కొలదిగ ప్రకటించె కోర్కెతో వినుడు
ఆసుఖమ్మెంతో తన్నావరింపంగ
వీసమేనియు నోట వెడలదు యూట
అందుచే మ్రింగుట యనునది లేదు
పొందుగా నిజనేత్రములును వక్త్రంబు
తెరచియుంచెడు నట్టి తెన్ను లేకుండు

కరములు పాదముల్ కదలించుటకును
తలపు జనింపకే ధారాళమైన
అలశ్వాస యాడునో యాడదోయనుచు
కనుగొని నుడువంగ కష్టమైదోచు
జనులెవ్వరేనియు చాలబిగ్గరగ
అరచినగాని మాటాడినగాని
అరయ విన్పించరాదావంతగాని
యీరీతికూర్చున్న నింకొక్కస్థలము
జేరంగ వాంఛను జెందడు యోగి
వెలుతురు వీక్షింప వేడ్కనుండకయె
అలజాగ్రదావస్థ నందినప్పుడును
చీకటిచోటనే చేరి కూర్చుండ
ప్రకటమ్ముగ సదా వాంఛించుచుండు
ఇతరులు మాటాడ నెంతమాత్రమును
ప్రతిజవాబు నొసంగ భావముండదుగ
యెంతటి గొప్పవారెలమివచ్చినను
సుంతైనమాటాడ జూడరు మదిని
దీనికిహేతువు తెలియంగ గాంచు
ఆనందమునువీడు టాత్మయొప్పమియె
అట్టి యానందమ్ము కా యోగబలమె
గట్టిగా మూలంబుగా నమ్మవచ్చు
యోగబలమ్మును నూనినవారు
బాగుగా చిత్తంబు బంధింపజాలి
అనితరసాధ్యమా యానందమెపుడు

తనకుతానే జెంది తన్మయుండగును
ఆసుఖంబింతని యలవియే పల్క
శ్రీ సచ్చిదానంద చిదాత్ముడెలమి
అంచితంబైన పద్మాసనమందు
యించుకగూర్చుండి యీసౌఖ్యమంది
ఆపైన భిత్తిక కానించియున్న
ఏపీటపైనైన నేదండునైన
చరణముల్ సాంపుగా చాచియుపైన
కరయుగ్మమును స్వేచ్ఛగానుంచుకొనియు
యూరకకూర్చుండి యుండునప్పుడును
ఆరీతిసౌఖ్యమ్ము నందుచునుండు
నిటులకొంతటిసేపు నింపుమైనుండి
నటుపైన తలగడకానిగోయుండి
పరచినపాదముల్ బాగుగనిలిపి
వరుసగ కుడికాలుపై వామపాద
మునిచికరమ్ముల నొకటఘటించి
తనదుమోకాళ్ళలో తగజేర్చియున్న
నావిధసౌఖ్యమ్ము నందగావచ్చు
ఆవల కొంతసేపైన యంతటను
యెడమపాదమ్ముపై యీరీతిగాను
కుడిపాదమూనియు కూర్చుండియున్న
ఒదవును సౌఖ్యంబు నొక్కవిధమ్మొ
తదుపరిమోకాళ్ళ తగిలించియున్న
చేతులదీసియు స్వేచ్ఛగాయుంచి

ఆతీరుకూర్చున్న నాసుఖముండు
ఆలీల తలగడనాని కూర్చుండి
కాలును మార్చియు కాలుపైకాలు
వేసియు కూర్చున్న వివరించిచూడ
ఆసుఖమట్టులే నందంగవచ్చు
విడువక సరిసుగువిధము కూర్చుండి
యెడమకాలిమడిమ నింపుమీరంగ
కుడిపిరుందనుదూర్చి కుడిపాదమడివు
యెడమమోకాలుపై స్వేచ్ఛకూర్చున్న
ఆరీతి సౌఖ్యంబు నందనౌ; దీని
వీరాసనంబని విజ్ఞులాడెదరు
ధారుణిదైత్యవధం జేసియున్న
శ్రీరామచంద్రుండు చెలగి నిత్యంబు
వీరాసనమ్మునే వేయధిష్ఠించు
వారనియార్యులు వాకొనుచుంద్రు
ఆ పైనగొంతుక యట్లుకూర్చొనియు
వీపునమోకాళ్ల వెడదయౌయోగ
పట్టమ్మునదగిల్చి పరగమోకాళ్ళ
నట్టెరొమ్మునజేర్చి యామధ్యయందు
రెండుమోచేతుల రెండుచేతులను
నొండొంటితోజేర్చి నొనరగూర్చున్న
ఆసుఖమట్లుండునదె యోగపట్ట
ఆసనంబని పెద్ద లనుచుందురెలమి
ఆరీతియామీద స్వాభిలాషముగ

ధనమిచ్చెదనటంచు తగపల్కువారు
ఘనమైనశ్రద్ధ యా గ్రంథమ్ములెల్ల
పరిపరిరీతుల పాఠశోధించి
అరయ మేమింతగా నైనరచింప
జాలమటంచును సరగ వచించి
చాలకౌతుకమంద జాలిరి మదుల
యిన్నివిధమ్ముల నిటుల లిఖింప
నెన్నగాహేతు వదేమియంచనిన
చదువుసంధ్యలులేని జనుండైనగాని
విదితమ్ముగా లోకవృత్తాంతములను
తెలియజాలనివట్టి దేబెయైన
సలలితమహాయోగసాధనసిద్ధి
బడసినమాత్రాన పండితుండగుచు
బుడమివిజ్ఞానియై భూరిసత్కీర్తి
గాంచును నీలాటి గ్రంథముల్ వ్రాసి
అంచితమ్ముగ నిత్య మాముష్మికమును
సాధింపనెంచెడు సజ్జనతతికి
సాధనజూపింప జాలు నింపెసగ
శ్రీయోగివార లీరీతిగ్రంథమ్ము
లాయోగబలమునే నలర రచించె
గానియాత్మీయమై కల్గినయోజ
లూనిలిఖింపమి యూహించుకొనుడి
యీపైనజెప్పిన నెల్లసంగతుల
నేపొల్లులును లేవు దృఢమంచుగనుడి

శ్రీ సచ్చిదానంద యోగీశ్వరులవారి యొక్క విద్యాభ్యాసమును తెలుపుట.

శ్రీ సచ్చిదానంద చిద్రూపయోగి
వాసిగాపఠియించు బడిలోనపదియు
నెనుబదివందల యెనుబదిన్నోట
అనితరబోధనాభ్యాసంపుపటిమ
తరగతుల్ నాల్గాదితగమిడిల్ స్కూలు
వరకును తరగతుల్ వరలెనచ్చోట
ఆమిడిల్ స్కూల్కునే ఆంగ్లేయప్రభువు
లీవెయిమెట్రిక్యు లేషనంచనిరి
ఆమెట్రిక్లేషనునందు జేరంగ
పైర్మరియును మూడుఫారముల్ చదివి
అల్ల లోయరుఫోర్తు నప్పరుఫోర్తు
లెల్లజదువ మిట్రిక్లేషనువచ్చు
దనపెద్దలింటిలో తననుచేర్చి రేప
మనయోగిచంద్రుండు మమతతోడుతను
అట్టిలోయరుఫోర్తు నన్నతరగతి
కెట్టెట్టులోవచ్చి యింకపై చదువ
మానసమ్మునవాంఛ మరిలేకయుంట
మానివైచె పఠింపబడికినేగంగ

చదివెడు వేళను సరస బాలురకు
నాదవు జ్ఞానమువీరి కొదువకుండుటను
బాలురందఱ తుది బాలుడై యుండి
హేళనగావింప నెంతయోపడుచు
ప్రతిదినమ్మును తనపాఠముల్ రామి
నతులితమ్ముగ నాగ్రహంబందిగురుడు
ఉదయసాయంత్రమ్ము లొక్కరీతిగనె
వదలకనిల్పుమీ బల్లపైననిన
తనతోడి బాలురం దిలవంపుగాగ
అనయమ్మునిలుచుండు నతిశ్రమగాగ
అట్టిమొద్దుగనున్న యాబాలుడిప్పు
డెట్టుగాలోకమ్ము లెల్ల మెచ్చగను
జేగీయమైనట్టి జీవబ్రహ్మైక్య
యోగసారఖ్యాతి నొప్పుచుండగను
పెద్దపొత్తముగాగ వేయిపైపుటలు
తద్దయుమించగా దక్షుడై వ్రాయ
గలిగెనో యద్దానికారణం బిప్పు
డెలమిని ప్రకటించె నిచ్చోటకనుడు
ఆదిని శ్రీ సచ్చిదానందయోగి
సాదరమ్ముగ యోగసాధనఁజేసి
స్వానుభవంబును జగమున చాట
మానసంబునకోర్కె ప్రభవించెమిగుల
తలపుగల్గినయంత తానుయోగంబు
సలుపుగదిని నిశాసమయమ్మునందు

యోగసాధన జేసి నొకగంటసేపు
బాగుగానిష్ఠలోపలను గూర్చుండి
యానిష్ఠవిడచిన యాక్షణమ్మునను
పూసిక నంతకు మున్నె సిద్ధంబు
గను జేసియుంచిన కాగితమ్ములును
పెనసలు, దీపిక వేడ్కతోఁగాంచి
దీపంబు వెల్గించి తెల్లకాగితము
లాపెన్సలును బల్లయచ్చోట నుంట
దానిపైనునిచియు తాముగూర్చుండి
ఆ నిష్ఠలోఁగల్గినట్టిజ్ఞానమున
పెద్దపాత్రంబైన వెనుదీయకుండ
తద్దయురచియింప దక్షుండై మించు
కాగితమ్మున చుక్కగా నుంచుటాది
ఏగతివ్రాయునో యెఱుంగ డావంత
ఎద్దానివ్రాయ నూహించునో మదిని
నద్దానినే వ్రాయు నత్యద్భుతముగ
కర్త్రయు క్రియయును కర్మయుకలిగి
పూర్తిగా భావము పొల్పొందవలయు
ననుచు దలంపుతో నటుల లిఖింప
ఘనమైన భావముల్ కర్త్రయు క్రియలు
కలిగియు విరచింపగల డెట్టిమహిమొ
తొలుతను చింతమొద్దుకు సముడయ్యు
చదువు లభింపని జనునకు నెట్లు
లొదవె నీజ్ఞానమ్ము నూహించుకొనుడు

కర్తకర్మక్రియల్ గలిగిభావముల
వర్తిలంగను వ్రాయ బాలబాలికలు
చక్కగ పఠియింప సౌలభ్యమగును,
నిక్కంపు భావంబు నేర్వజాలెదరు
కర్తకర్మక్రియల్ గలుగకుండకయె
వర్తిలు వ్రాతలు బాలబాలికల
కక్కట రవ్వంత యైనదోచేమగ
చక్కగ నుండదు సరసులుగన్న
ద్రివిధభాషనట కర్తయు కర్మ క్రియలు
పరివిమలమ్ముగనుండి పరమమోక్షంపు
శ్రీదమై భాసిల్లు జీవబ్రహ్మైక్య
వేదాంతపు రహస్య విపులనామమున
చిన్నపొత్తంబొండు శీఘ్రమే వ్రాసి
క్రొన్నన ముద్రణ గావించి దాని
నతిస్వల్పక్రయమున కారణాలకును
హితమతిగా విక్రయించెను తొలుత
రెండవకూర్పు ముద్రించెడివేళ
దండిగా నూత్నవృత్తాంతములందు
వలనొప్పగా జేర్చి పండ్రెండణాల
వెలకమ్మ క్రమముగా వృద్ధిగావించి
యోగబలమ్మున నూహలవెన్నొ
వాగతీతముగాగ ప్రభవించుచుంట
ఆ భావములనెల్ల నం దిమిడించి
ప్రాభవమ్ముగవ్రాసె పండితుల్ మెచ్చ

తోరమ్ముగానిట్లు తొమ్మిదికూర్పు
లోరిమిమై వ్రాయ నుగ్రంథమగుచు
వెల నాల్గురూకలు వేసియుండినను
కొలదికాలములోనె కొనుచుండిరెల్ల
రిపువదిమూడు వేలీగ్రంథప్రతులు
అరయగాఖర్చగు టబ్బురమంది
అర్ధానినే వేడ్క నాంధ్రమ్మునందు
పెద్దపొత్తముగా విరచనజేసి
ఆనామమేయుంచి అచ్చుకూర్పింప
ఆనందముగకొని రాంధ్రులెన్నెని
యీపొత్తములె లోక మెల్లెడగూడ
వ్యాపించెజ్ఞానులు హర్షింపజాలి
రీయోగివర్యుని యించుకజ్ఞాన
మాఁయరవమునందు ఆంధ్రమ్మునందు
అలసంస్కృతపుభాష అణుమాత్రమేని
తెలియదు నీరీతి తెలియకుండినను
ఘనయోగబలమెంతొ కల్గియుండుటను
తననేర్పుచేతనే తానులిఖించె
కానియన్యులకొరిగా వ్రాయరామె
తానురచించిన తదుపరి బుధుల
జేరియు విన్పించి చేర్పగాఁ దగిన
యేరహస్యములేని యింకయుండినను
వాక్రువ్వడీవాని వచ్చుముద్రణను
సక్రమంబుగ జేర్చ జాలెద మీకు

పగటివేళలయందు వర యోగనిష్ఠ
తగనుండకుండుట తానుగ్రంథమ్ము
మొదలిడిలిఖియింపఁ బూనియుండినను
పదములుదోఁచవు భావముల్ రావు
కాగితమ్మునను౦చు కలమట్లెయుండి
సాగదునొకపంక్తి సంగతిగ్గైన
నిసివేళలను యోగనిష్ఠనువదల
అసమానమాశక్తి నట్లెజన్మించు
గానరాత్రులయందె గ్రంథమువ్రాయు
గాని పగటివేళ కాగితమందు
పెనసలునుంచంగ వేడ్కయేలేదు
మనయోగివారలీమాదిరిగాను
పరివిమలమాజ్ఞాన మహిమమ్ముతోడ
ద్రవిడాంధ్రభాషల గ్రంథముల్ వ్రాయు
నపుడెవ్వరేనియు నంచితమైన
యుపనిషత్తులదెచ్చి యొసగుచుండగను
మనయోగివారలు మానసమందు
అనుకొనుసిరీతి నదియెట్టులనిన
"వానిలోనున్నట్టి పరమస్వరూపి
వానిపేరేచియు వానిగ్రంథమ్ము
మనయొద్దకంపుట మదినియోజింప
అనఘమహావిషయ మేమైననుగాని
మనగ్రంథముననున్న మాటయే నిజము"
అనుచును నాత్మలో నాహ్లాదమంది

ఆపాత్రముల నెల్ల నపుడె శోధించి
జేపట్టదగియున్న శ్రేష్ఠవాక్యములు
గైకొని యాత్మీయగ్రంథమ్మునందు
ప్రకటమ్ముగ తాను ప్రకటించుచుండు
ద్రవిడభాషనుగూడ గ్రంథమ్ము వ్రాయ
నవసరమ్మునగూడ నటులెవ రేని
సందర్భమైనట్టి సంగతుల్ దెలుప
పొందుగా తనపాత్రమున జేర్చుచుండ
గాని యే యుపనిషద్గ్రంథమ్ము లేని
మాననీయంబైన మరియెట్టియితర
పాత్రమొక్కటి తన పొంత నే లేదు
విత్తమ్ము చేకూర్చి పెట్టుటే లేదు
పరమాత్మ ప్రేరేప పరతంత్రులగుచు
పరులొసంగెడి గ్రంథపంక్తియా యుపని
షత్తులలోనున్న సత్తునంతటిని
మొత్తమ్ముగను జేర్చి పాత్రమందుంచు;
ఆపాత్రములయందు హత్తించుటకును
పైపగిదిగను పెద్దవైద్యులువచ్చి
హృదయపటమ్ము వెన్నెముకపటమ్ము
మొదలుగా తనువున పొల్చెడి రక్త
నాడులపటములు నానాపటాలు
వేడుకమై దెచ్చి వేయిచ్చుచుండ
వానిని ముద్రిణా పత్రములుగాగ
తానుచేయించి తత్సందర్భములుగ

నునిచియు పఠియించు చున్నవారలకు
ననుపమానందమ్ము నందంగఁజేయు
వారక శ్రీజీవబ్రహ్మైక్యవేద
సారంబుననునట్టి సద్గ్రంథమొండు
శ్రీ సచ్చిదానంద చిద్రూపయోగి
భాసురంబై యొప్పు పదజాలమునను
వ్రాసియున్నారలు పఠియింపు డెలమి
వ్రాసిరేకాని యావ్రాసినపిదప
అచ్చుకూర్పించెడి నట్టికాలమున
యెచ్చకేనియుగాని నేమేనిదోసగు
లున్నవేమోకాంచు డీయంచుసుంత
ఎన్నఁడేనియుదాని యిచ్చియునందు
పరిశోధనమొనర్ప పండితవరుల
కెన్నకసేయకెయుంట యీరుపఠింప
సోదరసోదరీ శుభమతులార
పైదానిలో కనుపట్టుదోసములు
కరుణించి క్షమియించ గావలెననుచు
పరిపరిరీతుల పరమహంసయనుచు
వాసియువన్నెయు వహియించివెలయు
శ్రీసచ్చిదానంధ శ్రేష్ఠయోగీంద్రు
లెంతేని తెల్పెను నీగ్రంథమందు;
సంతసమ్మున దీని చదువువారలకు
పరమదీర్ఘాయువు భవ్యసంతతియు
సిరియుసంపదయును చేకూరుగాత.

శ్రీ సచ్చిదానంద యోగీంద్రులవారి
పూర్వాపరజన్మ చరిత్రము.

శ్రీల కావాసమై శ్రేష్ఠమైయొప్పి
చాలపవిత్రమై సన్నుతిఁగాంచి
పంచమహాక్షేత్ర పట్టణమ్ములందు
ఎంచగాప్రథమమై యెన్నికఁగన్న
కాంచిమహాక్షేత్ర గరిమంబునందు
అంచితవైభవం బందుచున్నట్టి
వెలమవంశమునందు వెలయరక్తాక్షి
అలమాఘమాసమ్మునందు బహుళ
పంచమీగురువార భవ్యదినమ్ము
నెంచగా ఉత్తరా ఋక్షమ్మునందు
సింహలగ్నము జనించెను అలయోగి
సింహంబుగా భువి స్థిరకీర్తిఁబడయు
యుల్లంబులను బంధు లుల్లాసమంద
నల్లారుముద్దుగ నలరుచుండెనుగ
యీరీతిబాల్యమ్ము నించుకగడువ
ధీరుఁడై బుద్ధిచే తేజరిల్లంగ
ఘనత పచ్చయ్యప్ప ఘనపాఠశాల
వినుతిజెందగ నాంధ్రవిద్యయేగాక
ద్రావిడభాషనుకూడ దంటతనాన

పరివిమలబుద్ధిచే పఠియించుచుండ
ద్వాదశాబ్దమ్ముల బాల్యమ్మునందె
మోదమ్ముతో నిట్లు బుద్ధిదలంచె
నీపురమందున నిన్నికోవెలలు
యేపారిదేవత లిందఱుండుటను
కావున రేపటి కడుభక్తితోడ
దేవాలయమ్ముల తేకువగాంచి
యిన్ని దేవులయందు యేదేవునైన
పన్నుగనొక్కని భావమందెంచి
స్థిరబుద్ధినేనింక సేవింతునంచు
నిరుపమభక్తిచే నిజబుద్ధిదలచి
మఱునాటియుదయమ్ము మఱినిద్రలేచి
అరుసమ్మునను నీశు నాత్మలోఁదలచి
వడికాల్యకృత్యముల్ వరుసగావించి
యెడదసంతోషమ్ము నెంతేనిగలుగ
జలకమ్ములాడియు స్వచ్ఛమౌవస్త్ర
ములనప్డు ధరియించి మోదమ్ముజెంది
కోవెలలన్నియు కోర్కెమైగాంచి
భావపరిపూర్ణుఁడై పరమహర్షమున
ఏకాంబరేశుని హృదయమందుంచి
ఏకాంతభక్తి సర్వేశ్వరాయనుచు
స్వాంతమ్మునముదమ్ము నలమికొనంగ
నెంతేనినుతియించి గృహమునుజేరి
అరయగా నిదియెంత ఆశ్చర్యకరము

పరమేశునకురూపబహుళమ్ముకలదె
ఒకరూపమునతాను నొప్పుచుండకయె
ఒకచోటపెద్దగా నొకటచిన్నదిగ
ఒకటిపొట్టిదిగాగ నొకటియెత్తుగను
ఒకటిభీతినిగొల్పు చున్నట్టులుండు
ఒకటిప్రసన్నమై యుండినట్లుండు
ఒకచోటకన్పడ కుండియుండునుగ
అనుచుబుద్ధిని చాల యాలోచనములు
జనియించితుదకిట్టు లనుకొనదొడంగె
శంకరుమతమున జన్మించియుంట
శంకరునేగొల్వ జాలెదనని
యీరీతియోజన లేలజన్మించె
వీరికంచనదాని వివరింతువినుడు
గతజన్మమున క్రైస్తవులందు
మతబోధగావించు మాన్యులై పుట్టి
"నరులారనామాట నమ్ముడిత్తరని
పరమేశు డొక్కడే భావించిచూడ
ఇందరు దేవత లెందైనగలరె
పొందుగ క్రీస్తునే మొక్కుడీ"యనుచు
ధీవరుడై బోధ సేకువసల్ప
ఆ వాసనాబలం బమరియుండుటను
యీవిధమ్మునయూహ లిప్పుడుగల్గె
యీవృత్తము నెఱుంగ నెంచిధీరేని
అనుపమజీవబ్రహ్మైక్యసారమ్ము

ననుచూడవచ్చు పూర్ణమ్ముగా మీరు
యీకోర్కెజన్మించ నెంతేనిభక్తి
యేకాంబరేశుని హృదయమందుంచి
ఆరేయితలపోసె నాత్మలో నిట్లు
వారక "తెలతెల్లవారినవెనుక
ఏకాంబరేశుని నెవ్విధమ్ముగను
ఆకోవెలనుగల్గు నర్చకుం డరయ
పూజగావించునో పోయివీక్షించి
ఆజగధీశుని కారీతిగా నె
మానసపూజను మఱిజేతు"ననుచు
ఆనందమువహించి అంతనిద్రించి
వేకువజామున వేడ్కమైలేచి
ఏకాంబరేశునినే స్మరియించి
అంతట కాల్యకృత్యంబుల నెల్ల
సంతసంబునదీర్చి జలకమ్ములాడి
ఏకాంబరేశుని నీక్షింపనేగి
ఆకోవెలంగల్గు అర్చకుగాంచి
స్వామిసన్నిధికేను వచ్చెదననుచు
యేమాదిరినో చెప్పి యెట్లాయొప్పించి
ఎంతేనిభక్తితో ఏకాంబరేశు
చెంతకుజేరి సుశ్రీవహింపంగ
ఆవేళ నర్చకు డర్ఘ్యపాద్యముల
దేవునిపూజించు తీరువీక్షించి
యీ నియతిగ నేను యెల్లవేళలను

మానసపూజనే మఱువకఁజేతు
అనుచుసర్వముతాను ఆత్మగ్రహించి
తనగృహమ్మునకేగి తదనంతరమ్ము
తనయింటనొకమూల దనరుచున్నట్టి
ఘనమైన నొకపూజగదిలోనజేరి
తలుపులుబిగియించి తతపీఠమందు
సలలితమా లేడిచర్మంబువైచి
అద్దానతాను పద్మాసనస్థుడయి
తద్దయు చిన్ముద్ర తనచేతఁబట్టి
కనులనుమూసి వికారమ్ములేక
మనసులో సృష్టి నీ మాదరిజేసె
భ్రూమధ్యకనుపించు భూరియాబయలు
నామూలముగఁజూచి యన్నిప్రక్కలను
యెత్తైన ప్రహరికి నెంతేనియొప్పు
భిత్తికల్ స్వర్ణమై విలసిల్లగాను
ఆగోడలకుమధ్య నలపూర్వదిశను
తా గోపురమునిల్పె తగహేమమునను
కలశముల్ పదకొండు కల్గిగోపురము
విలసిల్లవలెనంచు వేడ్కజెందంగ
ఆపోల్కియైనంత ఆప్రహరికిని
గోపురమ్ముకుముందు గొప్పదైయుండు
మనయోగధ్యానించు మహనీయమూర్తి
ననుపమసర్వభక్తార్థసంసిద్ధు
డేశాంబరేశునికే స్థానమూల

మా కోవెలయొకండు అందుండ నటుల
కనకమ్ముచే దాని కట్టిముగించి.
అనువుగా నచ్చోట నరుగునొక్కటిని
స్వామిప్రతిష్ఠింప స్వాంతమందెంచి
ఆమీద రత్నంబు లంపువెల్గగను
అద్దానిపై యీశు నటుప్రతిష్ఠించి
ఒద్దికమై యందు నొప్పగానున్న
దైవప్రసాదముల్ దగనిల్ప పీఠ
మా వేళదలపెట్టి నాత్మలో నపుడు
పరమేశ్వరున కిరుపార్శ్వములందు
వరలబంగారుదీపంపుసెమ్మెలను
కంచుగంటలతోడ ఘల్లున మ్రోయు
మించుహేమమ్మున మెరయుతల్పులను
మొనసిగర్భాలయమ్మునకు తగిల్చి
అనుపమరత్నమయమ్ముగా నుండు
కోవెల నీరీతి కొనసాగఁజేసి
ఆవల యీశుని కనుదినమ్మునను
నైవేద్యమునకు మహానసశాలయొండు
యీవిధమ్మున మేటిహేమమ్ముతోడ
తలపున నిర్మించి తత్ స్థలమందె
వెలగల్గు రత్నసంవిలసితమ్ముగను
సోపానములు పది శోభిల్లుచుండ
వాపిని నొకదాని భావమందెంచె
అచ్చట గలగంగ ఆరుమెట్లకును

వచ్చుటకును నెంచ వచ్చియుండెనుగ
అందుపై యీశుని కర్పించుటకును
పొందుగా ఫలపత్రి పుష్పములెన్నొ
వరలెడు నందన వనముండునట్లు
స్మరియించినంతనే సమకూరె నచట
యీవిధమ్ముగ తాను హేమమ్ముతోడ
కోవెల గోపుర కోనేరువనము
లెలమినిసృష్టించి యేకాంబరేశు
అలఘుతరమ్ముగా నభిషేకములను
గావింప పదమంది ఘూసురోత్తముల
వేవేగరావించి వేదమంత్రముల
అభిషేకములుజేసి యంత నైవేద్య
అభివాదనమ్మున నన్నియుజేసి
తలుపులుమూసెడు తరుణమ్మునందు
ఘలుఘల్లనుచు కంచు గంటలుమ్రోగు
యోగమందునసిద్ధి నొందెదుదనుక
యీగతి పుష్కరం బింపుగాగడపె
పదియును మూడవవత్సరంబందు
సదమలబుద్ధియౌ సద్గురుం డతడె
తనయంతదావచ్చి దయతోడగాంచి
వినిపించె యుపదేశ విధులనుకొన్ని
కోరకే యోగమ్ము కొరకు రేచకము
పూరక కుంభకమ్ముల దెల్పి చనియె
అరయుగా మనస్వామి కపుడు ప్రాయమ్ము

ఇరువదినాలుగు యేడులుండెనుగ
ఇరువదియైదవ యేటనే స్వామి
పరిణయమయ్యెను భవ్యసుశీల
యిరువదివత్సరా లెంతొ గొప్పగను
తరుణితోడగృహస్థ ధర్మంబునడపె
నిజకాంత తనపాదనీరజమ్ములను
భజియించుచును చాల భక్తితో గొలువ
ఆనాటి కానాటి కభివృద్ధియగుచు
మానసీయపుయోగమహిమంబువలన
జాలిసుంతయులేక సంసారమందు
చాలవిరక్తుడై సతి విడనాడి
ఏకాంతముగ తపం బేవేళ జేయ
ఏకొండగుహలకో నేగుచుండ
తనభర్తగాంచంగ తహతహ జెంది
చనియుండజాలిన జాడలదీసి
గైకొనివచ్చియు కడుభక్తితోడ
ఏకాంతముగనుంచె నెన్నేనిసాళ్లు
అంత కొన్నాళ్ళుండి అరుగుచుండగను
చింతించెనిటుల తచ్చిత్తమ్మునందు
నాపాపమేమియో నామనోధవుడు
తాపసేంద్రులరీతి తపముసేయుటకు
కొండలగుహలలో కూర్చుండి యోగి
మండనుడై యుండ మది నెంచుచుండు
ఐశ్వర్యమునబంధు లందరిలోన

ఈశ్వరకరుణచే హెచ్చుగానుండి
భక్తియోగమ్ముల భవనమ్మునందె
యుక్తమ్ముగాజేయ నొప్పదేయనుచు
తానుగూడనుభక్తి తత్పరయగుచు
మానీందులకునెల్ల మానసోల్లాసుఁ
డైనశ్రీకృష్ణు డున్నట్టిపటమ్ము
పూనికగాదెచ్చి పూజించదొడఁగె
ఆయమయెంత మాహాత్మ్యంబువలన
ఈయిలబుట్టెనో యెఱుగశక్యంబె
శుక్రవారమెపుట్టె శుక్రవారమె పెండ్లి
శుక్రవారమెయయ్యె సూపుష్పవతిగ
శుక్రవారమునాడు శోభనంబయ్యె
శుక్రవారమునాడు సొచ్చెస్వర్గమ్ము
పతియోగివర్యుడై వనముల గుహల
సతతముచరియింప స్వాంతమ్మునందు
చింతిల్లిచింతిల్లి చింతచేవ్యాధి
ఎంతయోవచ్చిన నెట్టకేలకును
అవసానదశవచ్చి ఆవరించినవేళ
పరివిమలమతి కృష్ణపటముదెప్పించి
శ్రీకృష్ణుపైననే చిత్తమ్మునిల్పి
"నాకువెన్ననిడవా నాకు పాలీయ
వా"యంచు జీవంబు నతసిలోజేర్చె
ఆయమ బందుగు లందరేడ్వంగ
తరువాత మనయోగి తనధర్మపత్ని

గరళకంఠుపదమ్ము గాంచినంతటనె
అమలయోగధ్యానుఁడై ఆశ్రమంబు
క్రమముగాఁగైకొని ఘనులెల్లఁగొలువ
అలచెన్నపురిలోన వ్యాసరుపాడి
నిలిచెనుకొన్నాళ్ళు నిస్తులతపము
గావించుచటుమీద కడపజేరంగ
ఆవాసయోగ్యమై అందుకన్పడమి
నాలుగుకొండల నడుమగానుండి
గ్రాలెడి గడికోట గ్రామంబుచేరి
కలుముల విలసిల్ల గలరైతులందు
బలవంతులై యొప్ప వరసామిసాని
కులజులందరిలోన గొప్పగా సతము
చెలువొందుచున్నట్టి శ్రీవీరనాగి
రెడ్డిగారినిగాంచి ప్రేమించి "నీవు
దొడ్డవాడవటంచు తొలువార్తవింటి
కనుగొంటిముదమిప్డు గాంచగానంటి"
అనిపల్కి హర్షించు నట్లొనరించి
అనువొప్పదేశమ్ము నారెడ్డినడుగ
మనయోగికారెడ్డి మరియిచ్చెస్థలము
దానిలో మఠమొండు తానునిర్మింప
బూనెగా పనియిప్డు పూర్తియౌచుండె
యీవిశేషములెల్ల యెఱుగంగనున్న
జీవబ్రహ్మైక్యమ్ము చే దెలియుండు.

మృగములు స్త్రీపురుష రూపమునుబొందు రహస్యార్థము.

పలుకువెలందికి ప్రాణేశుడైన
నలువత్రా నెనుబది నాల్గులక్షలుగ
జీవరాసులసృష్టి చేసినవిధము
నేవివరించెద నిజముగవినుడి
పచ్చిగడ్డిగతొల్త ప్రభవించి అందు
హెచ్చుగాపుణ్యమ్ము నెలమినిజేయ
కసవులోపల పూలుగా పుట్టియుందు
అసమానపుణ్యంబు నాచరించుటను
వృక్షములై ప్రభవించియు నందు
అక్షయమ్ముగపుణ్య మార్జించగలిగి
శిలగాగ జన్మించి చేయుపుణ్యమున
పులుగుగాగను జన్మ బొందియునంత
ఏకల్మషములేక యిలనువర్తించి
ప్రాకుడుజంతువై ప్రభవింపజాలి
అగణితపుణ్యంబు సందాచరించి
మృగముగజన్మించి మిగులపుణ్యమున
అన్నిజన్మములందు నతిశ్రేష్ఠమగుచు
మన్నికగాంచియు నెంతేనినరలు

నరజన్మమెత్తుచున్నార లందునను
తరుణినై పురుషుడై ధరబుట్టునట్టి
వారిలోతొలియేదొ వలెనెవ్వారియంగ
యీరీతినరజన్మ మెత్తియుండినను
పరమేశుపై భక్తి ప్రజ లందరియెడం
గరుణయు రవ్వంత కలిగియుండరుగ
గోవులుగేదెలు గుఱ్ఱంబులెద్దు
లేవేనిపరుగున నేగుచునున్న
యీలాగుయివివచ్చు టెరుగకున్నట్టి
బాలురైననులేక బాలికలైన
తొవకడ్డంబైన తొందరలేక
జీవకారుణ్యమ్ము చేత పిల్లలను
తొక్కకే తమయంత తొలగిపోవంగ,
అక్కటామనుజుల కంతమాత్రమ్ము
కారుణ్యబుద్ధియే కాన్పించదాయె
యీరీతియగుచుంట యెల్లరెఱుంగు;
కనవౌటమొదలుగా కడుజన్మలెత్తి
పసరములై పుట్టువరకు దావచ్చి
మంచిపుణ్యమొనర్చి మానవజన్మ
గాంచినంతనెముక్తి గాంచంగలేరు
పుట్టుచుగిట్టుచు పుట్టుచు గిట్టు
చిట్టులే నరజన్మ మెత్తుచునుండ
తనజన్మలందున తఱచుపుణ్యంబు
నొనరించ నొనరించ నొక్కజన్మమున.

అణుమాత్ర మీశుని యందున భక్తి
గణియింప నాజన్మ గలుగంగ నేర్చు
క్రమముగా నీరీతి ఘనభక్తిగలిగి
విమలవృత్తిని తాను వెలయుచుండంగ
పరిపక్వమునుబొంది పరమసుకృతిని
నరయోగినై తరువాత జ్ఞానియయి
పరవస్తువౌ పరబ్రహ్మమ్మునందు
నరులెల్లరైక్యమౌ నమ్మడిద్దాని
యీ తెల్పినవిధమ్ము ఋజుమార్గమనక
చేతమ్మునను శంక జెందెదరేని
దానిదృష్టాంతమ్ము తగురీతిగాను
ఏనువచించెద నిత్తరివినుడి
పదివత్సరములకు ప్రజలెంతమంది
ఉదయించిరో చచ్చిరో తెలియంగ
మనదేశమేలెడి మనచక్రవర్తి
అనుపమ "సెన్సెసు" నను చొక్కలెక్క
గావించుచుండుట గాంచమే యందు
నావత్సరముకన్న నావత్సరమ్ము
ప్రజలభివృద్ధిచే ప్రబలుచుండుటను
అజుడునూతనసృష్టి నాచరించుటలు
తలపకుడీమీరు తథ్యమ్ముగాను
తొలి పచ్చిగడ్డిగా తోచినయట్టి
కసవెయీరీతిగా కాలక్రమమున
అసమాననరజన్మ మందెనుసుమ్ము

ఇట్టికష్టంబైన యీనరజన్మ
పుట్టినందుకు జ్ఞానమును గడియించి
దేవతారాధనల్ తీర్థసేవలును
గావించుచును పుణ్యకథలను వినుచు
సూనృతంబాడుచు సుకృతకార్యముల
బూనికగావింప ముక్తినిగాంచు
అటుగాక సాధుల నందరతిట్టి
కుటిలురై యెల్లరి కొంపలుగూల్చి
వ్యభిచారులై చోరులై సంచరింప
పరిభవించెదరుత్తర్గి పసరమ్ములగుచు
పాపమ్ములొనరించ వ్యాధులువచ్చు
పాపమ్ములొనరించ వచ్చులేమిడియు
పాపమ్ములొనరింప బాధలుగల్గు
పాపమ్ములొనరింప బహుదుఃఖమబ్బు
పాపమ్ములొనరించు వారికి తుదకు
ఊపిరిపోవగా నుగ్రమ్ముగాను
కాలునిదూతలు కడగండ్లపెట్ట
గోలుసనేడ్చిన కూడునే ఫలము
ఒక్కొక్కజన్మలో నొనరించుపాప
మక్కటా మరణించి నంతనె దాని
తానువహింపక తప్పదింతేని
దానినెగా సంచితంబని యందురి
పున్నెమైననుగూడ బోదుసంచితము
కరిన్ననజనుడెంచుగా జీవికరయ

ఈవిశేషములెల్ల మెఱుఁగంగనున్న
జీవబ్రహ్మైక్యమ్ముచే దెలియుండు.

కామక్రోధాది దశగుణములు.

కామము.

దారలసుతులను ధనధాన్యములను
ఆరామములప్రీతి నధికమ్ముగాను
గలిగివర్తించుటే కామేచ్ఛయందు
అలివేణులంగాంచి అతిమోహమంది
నానావిధమ్ములనరకానురుండు
హీనుడై భ్రష్టుడై యిలమీఁదఁగూలె.

క్రోధము.

కపటియై పెరవారి గాసిపెట్టుచును
కుపితుడై యుండుటే క్రోధాగ్నియందు
క్రోధియై సజ్జనకోటి నెల్లపుడు
బాధించి బకుడీల్గె పవనజువలన.

లోభము.

ఇతరులకీయగా నిష్టమ్ములేక
సతతము తామెక్క స్వాంతమునందు
ఆసనహించుటే అరయలోభంబు
ఆసుయోధనుడిట్టి దాలోభమూని

సూనుల బంధుల సోదరావళిని
ప్రాణమ్మురాజ్యమ్ము బాసెయుద్ధమున.

మోహము.

వనితపై సుతులపై వాంఛతో సతము
మునుకొనియుండుటే మోహంబనంగ
తతమోహమునగాదె దశరథేశ్వరుడు
సుతునడవికినంపి చొచ్చెస్వర్గమ్ము.

మదము.

సిరిగల్గెననుచును చెలరేగి గర్వ
పరుడౌచుకారుల పల్కుటే మదము
ఈ మదమ్మునగాదె యిల కార్తవీర్యు
డామెయి ప్రాణంబు లానాడువిడిచె.

మత్సరము.

ఒరులగొప్పనుగాంచి యోరువలేక
పరులదూషించుటే పరగమత్సరము
మత్సరుండైమున్ను మాధవుదెగడి
కుత్సిత శిశుపాలకుం డేగె దివికి.

దంభము.

జనులెల్ల తననెప్డు శ్లాఘింపకోరి
పనులొనరించుటే పరగదంభంబు
అలపురూరువుడెట్టు లట్టి దంభమున
ఇలనువర్తించిన దెఱిఁగియేయుందురు.

దర్పము.

శౌర్యంబుజూపుట స్థైర్యంబునుంట
ధైర్యంబుగాంచుటే దర్పంబటండ్రు
తనదర్పమునుజూపి దాశరథికిని
ప్రణతుడై మ్రొక్కడే పరశురాముండు.

ఈర్ష్య.

తనకెన్న కష్టముల్ తనరియుండినను
తనతోడివారును తనవిధమ్మగను
అనుభవించగ నెంచు టదియీర్ష్యయండ్రు
అనయమీర్ష్యఁగ్రహించె హరిసాక్షుడిలను.

అసూయ.

అపకారమొనరించు నతనికి తిరిగి
అపకారమొనరించు టదియె అసూయ
పేల నసూయను నెంతయోదాల్చి
ప్రీలడే మును పౌండరీకవాసుండు
యీవిశేషములెల్ల నెఱుగంగనున్న
జీవబ్రహ్మైక్యమ్ము చే దెలియుండు.

శరీరములోనుండు దశవాయువులు.

1 హృదయమందుండియు నెప్పుడుతిరుగు
నదెప్రాణవాయువు నరసిచూడంగ
ముక్కులలోగుండ పోవుచువచ్చు
చెక్కుడుసౌఖ్యంబు నిచ్చుమేనికిని

2. మైయంతదిరుగుట మాని యపాన
వాయువుగుదములో వసియించియుండి
మలమూత్రములనెల్ల మఱిభోగసమయ
ములశుక్లశోణితంబుల బైకిద్రోసి
నాసికాయుగళరంధ్రములలోగుండ
శ్వాసనుబయటికి సాగనంపెడిని

3. అలకంఠబిలవాసి యై యుదానంబు
జలమునుతినువస్తు సముదాయములను
లోనికిగొనిపోయి లోనరసముగ
తానొనర్చు తిను పదార్థమ్ములెల్ల
మననిద్రవేళను మనయింద్రియముల
నొనరించుగాఢాంధ మొందునట్లుగను
నిద్దురలేచిన నిమిషమ్మునందె
తద్దయు జాగ్రత తగనొనరించు
అంతనింద్రియము లామూకార్యములను
సంతసమ్మునచేయఁ జాలుచునుండు

4. నాభిప్రదేశమ్మునను సమానంబు
ప్రాభవమ్మునుండి పైయుదానమ్ము
వలనజీర్ణించిన వస్తువులరస
మెలమినినాడుల కెల్లపంపుచును
తనువువృద్ధినిగాంచ దగినట్టివిధము
నొనరింపఁగాజాలి నొప్పునుసతము

5. వ్యానవాయువు దేహమంతయు బర్వి
చేనిండియుండి శీతోష్ణములను
తెలుపజాలుచునుండి తిన్నవస్తువుల
గలరసమ్మును పిప్పిగ గలపదార్థ
ములవేఱుజేయుచు పొల్పొందుచుండి
యెలమినియీవ్యాన మీరీతినుండు
యీయైదువాయువు లెల్లజీవులను
శ్రాయమిచే పంచప్రాణంబులందు
వాయువులందున ప్రాధాన్యమగుచు
యీయవిజీవుల కెంతేనియొప్ప
నాగకూర్మకృకర నగదేవదత్త
నాగధనంజయ నామంబులొంది
విలసిల్లుచుండును వివరింతువాని
గలతెలుంగునునిందు కడుతేటగాను

6. నాగవాయువల కంఠమ్మునందుండి
బాగుగ వస్తువుల్ పరికింపఁజేయు
వాంతులుగల్గిన పట్టులందునను

యెంతయోమూలమై యెసగుచుండునుగ
కన్నుఱెప్పలుమూయు గల్గిన తెఱచు
7. కొన్నసూతమునిచ్చు కూర్మవాయువయు
8. తుమ్మును నెళ్లని తోడ్తెచ్చుకృకుర;
9. మెమ్మొయి త్రేపుల నెన్నని దెచ్చి
ఆవలింతలువచ్చు నట్లొనరించు
దేవదత్తంబన్న దివ్యమారుతము
10. ప్రసవమ్మునందు గర్భమ్మునుండి
శిశువునుబయటికి చెచ్చెరత్రోయు
టంతియేగాక ప్రాణాంతమైయున్న
నెంతయు దేహమ్మునే యాశ్రయించి
శవమునుబ్బెడురీతి సల్పగాఁజాలి
దవిలివశించును దహనమ్ముగాగ
సరసులియ్యదె ధనంజయవాయువంచు
పరగపిల్తురు దీని బాగుగగనుడి
యీవిశేషములెల్ల నెఱుగంగనున్న
జీవబ్రహ్మైక్యమ్ము చే దెలియుండు.

సప్తచక్రములయందును శ్వాస నడచుచుండుట.

1. అలగఃదస్థానమ్ము కధిపుడౌ వేల్పు
దలపఁగగణపతి; తద్దేవునకును
ఉదయమ్మునను గంట లొప్పఁగా నారు
మొదలుగ నిమిషముల్ మొగినల్బదైన
ఆరువందలశ్వాస నగునంతమీద
ఆరయ గణపతి ఆకలిమాన్పి
శ్వాస స్వాధిష్ఠాన చక్రమ్ము జేరు
2. ఆసమయమ్ము తదధిపుడౌ బ్రహ్మ
గణపతి విడిచిన కాలమ్మునుంచి
గణియించిచూడ పగలునొంటిగంట
ఇరువదినిముషమ్ము లెలమియౌవరకు
వరుసగా నార్వేలశ్వాసలునడచు
అంతటబ్రహ్మకు నాకలిమాన
3. మంతనమ్మునశ్వాస మణిపూరకమున
జేర తదధిపతి శ్రీవిష్ణునకును
శారదాధవుబాయ జాలినదాది
గడియింపరాత్రిరి గంటలెన్మిదియు
గడచుదాకనుశ్వాస ఘనతనందుండ
ఆవిష్ణుమూర్తికి నార్వేలశ్వాస

మా వేళకగునంత నతనియాకలియు
శమియించునంతట శ్వాసయనాహ
తమునందు జేరును తదుపరివినుడు
4. ఆయనాహతమున కధిపతిరుద్రు
డీయనరాత్రిరి యెనిమిదిగంట
లాదిగా వేకువ యందున రెండు
మీదనలువది నిమిషములౌదాక
వరుసగ నార్వేల శ్వాసలు నడువ
అరయంగరుద్రుని యాకలీబోవ
తదనంతరము విశుద్ధమునకు జేరు
పదిలమ్ముగానంచు పండితులందు్రు
5. ఆ విశుద్ధంబున కధిపతియైన
జీవుండురేయిని చెలగి లెక్కింప
రెండుగంటలమీద లెక్కించిచూడ
నిండుగనల్బది నిమిషమ్ములాది
మూడుగంటలమీద పొల్పుమీఱంగ
ఆడును నలువదియారుక్షణములు
వేయిశ్వాసలు నాడు పిదపజీవునికి
ఆయెడ క్షుద్బాధ నపుడుచల్లార
ఆగ్నేయమున కప్పుడాశ్వాసనేగ
6. ఆగ్నేయమునకెన్న అధిపుడీశ్వరుడు
అలయీశ్వరునికట యర్ధరాత్రిమున
నలిమూడుగంటల నలువదియేడు
నిమిషమ్ములాదిగా నిక్కమ్ముగాను

క్రమముగానాలుగు గంటలమీద
నెఱిని యేబదిమూడు నిమిషమ్ములైన
వరకునునొక వేయి శ్వాసలునడువ
ఆసడియీశుని ఆకలిమాన్పి
శ్వాసయప్పుడు సహస్రారమ్ము జేరు
7. ఆసహస్రారమ్మున కధపతియౌచు
భాసురమైయొప్పు పరమాత్మకరయ
హాళిని తెలవాఱు నపుడుగంటలను
నాలుగుయేబది నాల్గు నిమిషమ్ము
లాదిగా నుదయమ్ము నారుగంటలను
నౌదాక శ్వాస సహస్రంబునడచి
పరమాత్మయాకలి బాగుగమాన్పి
తరువాత యాగుదస్థానమ్మునందు
గణపతిక్షుద్బాధ క్రమమొప్పగాను
అణచగవచ్చును ననుదినమందు
వరుసగా తానిరువదియొక్క వేయి
పరగనార్నూరుల పర్యాయములుగ
యేడుచక్రమ్ముల కేడు దేవతల
కాడుచునాకలి నట్టెచల్లార్చు
యీవిశేషము లెల్ల నెఱుగంగనున్న
జీవబ్రహ్మైకమ్ము చే దెలియుండు.

ప్రాణాయామోపదేశము.

చెలువైననొకచిన్న చీకటిగదని
సలలితంబైన కృష్ణాజనముంచి
అమరంగనొకపీఠ మద్దానివైచి
ప్రమదతకూర్చుండ వలయునంతటను
పరిశుద్ధపాత్రలో పరిశుద్ధజలము
కరమనురక్తితో గైకొనివచ్చి
గుటకలుమూడింటి గ్రోలినేత్రముల
పట్టుమతిమూయుగా వలయునంతటను
కుడియెడమలను ముక్కులను వ్రేళ్ళుంచి
యెడమముక్కున్మూసి యెంతేనినంత
కుడిశ్వాససంచిలో కూడియున్నట్టి
జడిమమా లోప్రాత శ్వాసనువిడిచి
మరలనోమనునట్టి మంత్రంబుమదిని
సరిగదలంచుచు శ్వాసలోజేర్చి
కుడిశ్వాససంచిలో కూర్చగాదగిన
పొడుగున అంగుళమ్ముల రెంటికయిన
శ్వాసనుపీల్చుచు సరగనిల్పుచును
భాసురలీల యభ్యాసమ్ముజేయ
తదుపరియాశ్వాస తగమ్రింగవలయు
వదలతగదుమ్రింగు శ్వాసను సుంత
ఇటులమ్రింగినమీద ఇర్వదియైదు

పటుమతి లెక్కించు వరకునునిల్పి
కుడిమూసియెడమ ముక్కున శ్వాస నెల్ల
విడువగావ లెనట్లు వే నాలుగంగు
ళము'లో'మనియెడి మంత్రమ్మునుదలచి
క్రమముగా కుడిముక్కు రంధ్రమ్ము తెఱచి
యెడమముక్కునుమూసి యెలమిపై రీతి
విడువంగవలయు నివ్విధముగా శ్వాస
త్వరితమ్ము నణగెడు వరకుగావించి
భరముగనిద్దాని పాటించియుంట
కలిగినశ్రమయెల్ల క్రిచ్చఱపోవ
తలపేమి లేకుండ తగనైదునిమిష
ములుకూరుచుండుట ముఖ్యమైయుండు
అలపెల్లదీఱును అట్లున్న రోజుల
యీరీతికూర్చున్న యిట్టి వేళల నె
సారవిహీనమౌ సంసారవిషయ
ములుదోచుచుండిన ముక్కులోనికిని
అలశ్వాసపీల్చెడి నపుడు "సో" అనుచు
వరమంత్రముజపించి శ్వాసబయటకు
మఱిబాయ "హ" మ్మను మంత్రమ్ముదలచి
ఐదునిమేషమ్ము లరయసోహమ్ము
మోదమ్మునజపించ బుద్ధినిల్చునుగ
యిక్కరణినితాము నెడమయుకుడియు
ముక్కులవడి శ్వాసమునుబీల్చవచ్చు
తరువాతనాసికాద్వయమునపీల్చు

వరుసనువివరింతు బాగుగా వినుడి
మూడుగుక్కలనీరమునుత్రాగి నోరు
నోడక నేత్రంబు లోగిమూయవలయు
యెడదలోశాంతమ్ము నినుమడింపంగ
కుడియును నెడమ ముక్కులమీంద వేళ్ళు
నిడియును ముక్కుల నెడమంబుమూసి
కుడిముక్కు తెఱచియు కుక్షిలోనున్న
నాలుగంగుళముల నలిశ్వాసవిడిచి
వీలుగాకుడిముక్కు వేగంబుమూసి
ఎడమముక్కు దెరచి యెలమితోశ్వాస
విడువంగవలయును వీఁకసర్వమును
యీరీతి శ్వాసను యింపుతోడుతను
మారిచిమారిచి మరినాలుగంగు
ళములశ్వాసయెపట్టు లాగుగామదికి
ప్రమదమ్ముగనుతోచు పట్టులందునను
కుడిముక్కులోగుండ కుక్షిలోనికిని
వడిమిం్రగవలయును వైభవంబునను
ఇటులమిం్రగినమీంద నింకనేమైన
యెటులైనపట్టునో యేమొకోయనుచు
అరయంగుళంబాది అయినంతశ్వాస
ఉరుశక్తిమిం్రగగా నొప్పునుగాదె
యీమాదిరినిమిం్రగి యెంతేనిప్రాన్కి
భ్రామధ్యనొకసంఖ్య పొల్పుగానుంచి
యురువదినైదును నెంచెడిదాక

వరమనోదృష్టిచే భళిగాంచవలయు
అపుడుకూడనుశ్వాస నటుపీల్చువేళ
నిపుణతకుడిముక్కు నెటమూసియుంచి
యెడమముక్కునుశ్వాస నెంతేనిపీల్చ
బడుచునోమనుమంత్రి పఠనమ్ముచేయ
వలయుప్రాణాయామ భంగియుదెలియ
దలచినమీరలు తగుశ్రద్ధతోడ
యీవిశేషములెల్ల నెంతేనిదెల్పు
జీవబ్రహ్మైక్యమ్ము చే దెలియుండు.

గ్రంథకర్త తొలుధొల్త నాద శబ్దమును వినుట.

ఆదినివీరు యోగాభ్యాసమందు
సాధరంబుగతాము సల్పెడివేళ
నిత్యంబురాత్రిల్లి నిష్ఠలోనుండి
అత్యంతముగదాని నాచరింపగను
యీరీతిమాసంబు లెన్నియోగడువ
ఆరేయినర్ధంబు నొనట్టివేళ
కుడిచెవియందున గొప్పగాధ్వనియు
వడిగానువినుపింప భావమ్మునందు

అబ్బురంబందుచు నరయ నెప్పుడును
యిభ్భంగినాదమ్ము నెప్పుడువినను
అనుచు నేత్రమ్ముల నప్పుడు తెఱచి
కనుగొని పురుగేది గానియిచ్చటను
అరచుచున్నదియంచు నచ్చోట వెదుక
కరమనురక్తిని గైకొనిదీప
మంతయు వెదకిన నచ్చట నేమి
సుంతైన తనకష్టు చూడగాబడమి
గదివీడిబయటకు గ్రిచ్చుఱవచ్చి
అదియేమొ కనుడంచు అన్యులబిలువ
వారువచ్చియుగది బాగుగా వెదకి
ఆ రావమొనరించు నట్టిదా పురుగు
నచ్చోట గానమి యచ్చెరువంది
చెచ్చెరతమయిండ్లు చేరినయంత
మనస్వామివారలు మానసమ్మునను
ఘనముగా యోజించె కనిపెట్టదాని
పెరచోటకేగ తద్విధముగా రవము
తరచుగావినవచ్చె తగమంజుళముగ
అందుచే సంతోష మతిశయింపగను
నెందేనివిందుమే యీలోకమందు
అనుచు మెచ్చుచు మిత్రులందఱబిలచి
వినవచ్చు నేమీకు వినుడు తద్ధ్వనియు
అనుచు పల్కినవార లైదునిమిషము
లనువుగాగమనించ ఆవంతయేని

ఆరవమ్మనుతాము నాలించలేమి
ఔరయంచునువార లద్భుతమంది
సదనమ్ములకునేగ స్వామివారలును
అదిగ్రహింపగలేక అటులెమోగంబు
క్రమముగావృద్ధిని గావించుచుండ
అమితమ్ముగా నాద మతిశయింపగను
కుడియెడమచెవుల కొన్నిశబ్దములు
విడువకనిత్యంబు వినబడుచుండ
యీపణవపునాద మెలమిగ్రహించి
అప్రమేయంబిది అవ్యయంబనుచు
అత్యంతసంతోష మాత్మలోనంది
నిత్యంబుమనసుదీనను లయింపగను
గావించి ఆనాద గరిమంబునందు
వేవిధనాదముల్ వినబడుచుండె
ఆనాగమునగల్గు ఆనందమిందు
పూనివర్ణింపగా బోలదావంత
రేయిఁ వేళలను పండ్రెండుగంటలకు
గాయకయీధ్వని ప్రభవించినంత
గంటలురెండష్ట గడచునందాక
ఘంటమోగినరీతి ఘననాదముండు
సంతతమాయమై అన్యనాదములు
వింతగానెంతేని విన్పించుచుండు
అనుదినమ్మునరాత్రి యానాదమెలమి

వినవచ్చునేగాని వినరాదుపగలు
వినవచ్చిననుసుంత వినిపించునేగాని
ఘనముగా వినరాదు గావునమీరు
యీవిశేషములెల్ల యెఱుగంగనున్న
జీవ బ్రహ్మైక్యమ్ము చే దెలియుండు
కష్టమంచునుదలంపకయె యోగమ్ము
నిష్ఠతోఁగావింప నేర్చినంగాని
యీనాదమహిమమ్ము నెఱుగంగవచ్చు
లేసి దేహలమెన్న లేనెలేదరయ
పరమాత్మతన సమీపమ్మునకుజేరు
తరుణమ్మునతొలి నిద్రానినిపంపు
యీవిశేషములెల్ల యెఱుగంగనున్న
జీవబ్రహ్మైక్యమ్ముచే దెలియుండు.

శ్రీరంగనాధుని రహస్యార్థము.

శ్రీరంగమనుదివ్య క్షేత్రమ్మునందు
శ్రీరంగనాథుడౌ శ్రీరమేశుండు
ఐదువాయువులనే ఐదుశిరముల
దా దర్వీకరముగ అమరించి దాని
పొగరు సర్వమ్మును పొలియింపజేసి
తగశాంతము వహించి దానిశిరముల

బాగైనశయ్యగా వరలంగజేసి
యోగనిద్రను పోవు చున్నాడుగనుడు
అదియెశ్రీరంగపు అంతరార్థమ్ము
ఇదియెగాకుండను నీదేవళమున
కంతరార్థముకద్దు అద్దానివినుఁడు
యెంతేని ముఖ్యార్థ మిందుఁగోనిమిడె
ఔరమూలాధార స్వాధిష్టయు మణి
పూరకనాహత ములునువిశుద్ధ
మంతయాజ్ఞేయమ్ము లారుచక్రములు
అంతట దేహమ్ము నంచున యుంట
శ్రీరంగమునమన్న శేముషీధనులు
ఆరుచక్రమ్ములే యాఱు ప్రహారులు
కరణికట్టించిరి ఘనయోజతోడ
మరియుసహస్రార మనుసప్తచక్ర
మరయగా మనలోనె అలరుచుండునుగ
వరలగా నదియెన్న బ్రహ్మకపాల
మద్దానిలోపల యలపరమాత్మ
తద్దయునిల్చియు తగవెల్గుచుండు
దీనినిప్రజలకు తెల్పుటకొరకు
మానుగప్రహారీలు మరియేడునుండ
అలసప్తప్రహారీని అంచితమగుచు
అలరుమూలస్థాన మందుశ్రీరంగ
నాథుండు నిల్చియున్నాడగయంచు
బోధింపసల్పిరి పూర్వీకులటుల

ఇటుల శ్రీరంగమం దెలమితోడుతను
పటుగతి శేషాహిపై శయనించి
శ్రీరంగనాథుండు చెప్పనుప్రజకు
నీరీతియంచని యెంచుడుమదుల
నరులార శ్రీరంగ నాథుండ నేను
వర శేషశాయినై వరలితిననుచు
కాదెనన్నిట్టుల కాంచవచ్చెదరు
నా దేహమందు నున్నట్టియామైదు
ప్రాణవాయువులకు బలిసియున్నట్టి
ప్రాణిమి నెంతయు పూర్తిగ జంప
అనయంబువానితో ననువర్తియైన
మనస నెవాయువు మ్రిందుచుండెడిని
ఆమాడ్కిగా వాయు వాంశతగన్న
య్యామనసుపోగరు యెపుడుచచ్చెడినో
అపుడెయోగ సుషుప్తి నందంగవచ్చు
విపులమహాభావంబు విశదమ్ముజేయ
బౌరయంచునున్నట్లు ఆది శేషుపయి
శ్రీరంగనాథుండు చెలగిపరుండె
పంచప్రాణములందు ప్రాణవాయువయె
అంచితంబుగముఖ్య మైనందువలన
ఆవాయువునె శేషు నంతరశిరము
గావించి రెండుప్రక్కలయందు తక్క
వాయువుల్ శిరముల వైఖరిజేసి
బాయక విపులమౌ పాషాణమూపు

గావించిరేకాని గాలించిచూడ
యీవసుధశిరములే నుండునట్టి
భుజగంబు లెచ్చోట బుట్టంగఁబోవు
నిజమురహస్యంబు నేనిట్లుదెల్ప
తెలిపిరిపెద్దలు దేవురూపములు
పలువిధమ్ములనుంట పాషాణముగను
జేసి దేవాస్థాన సీమలయందు
వాసిగనుప్రతిష్ఠ వాటించినారు
ఒకవిగ్రహమ్మున కొక్కరూపమును
నొకయంతరార్థమ్ము నుండియుండునుగ
అందులోకొన్నింటి యంతరార్థములు
పొందుగా నెఱుగంగ బుద్ధిలోయున్న
బాగుగానల జీవబ్రహ్మైక్యరాజ
యోగసారామృత మొక్కింతగనుము.

శ్రీమన్నారాయణమూర్తి నాభియందు బ్రహ్మదేవు డుద్భవించుట.

జీవిమేదైనను క్షితిపైన జన్మ
నావిర్భమందంగ నరయంగమనసె
కారణమైయొప్ప గాదె తలంప

వేరైన మనసను యీతలంపులను
గరిమనునాశమ్ము గావింపనేర్చ
అరచేతమోక్షమ్ము నందునమ్మతడు
తలపులుజన్మించు తావుతానెరిగి
తలపులుజన్మించు దారిలేకుండ
గావింపజాలు ప్రజ్ఞాశాలియైన
భావించనాతడే బ్రహ్మజ్ఞుడరయ
కాన తలంపులు కలుగనుంకించ
వానిని తొలుతనే వారింపవలయు
తలపులుప్రభవించు తావదెందనిన
నళినాసనుండెందు ననుబుట్టినాడో
నచ్చోటనేపుట్టు నన్నికోరికలు
ఇచ్ఛలో నీయూహ లేలపుట్టెడినో
అర్థానిగల రహస్యార్థమ్ము లిపుడు
తద్దయు వివరింతు తగమీరువినుడు
ప్రళయాంతమునను ప్రపంచమ్ముసృష్టి
సలుపగా పరమేష్ఠి జాణయానానుచు
ఆదినారాయణు డాతనిదలచ
ప్రాదుర్భవించె నారాయణునాభీ
నారాయణునినిజ నాభియందునను
సారసాసనుడెట్లు జన్మించినదియు
బాగుగ (శ్రీ) జీవబ్రహ్మైక్య రాజ
యోగసారామృత మొప్పగగనుడి
ఏడువందల డెబ్బది యేడవపుటను

క్రోడీకరించియు కూర్చియుండెనుగ
కానమానవులకు కల్గుతలంపుల
కానాభిధేః మూలమని తెలియుండు
సృష్టినిసేయంగ శ్రీధరుండట్లు
స్రష్టనుపిలువంగ సత్వరమ్ముగను
హరినాభిజన్మించి నట్టివిశేష
మెరిగింపగుడులంమ సీరీతిగానె
మనపూర్వులైనట్టి మహనీయులెల్ల
ఘనవిగ్రహముల్ట్లు గావించిరోగిని
యావిశేషంబెల్ల నెనుగంగనున్న
జీవ బ్రహ్మైక్యమ్ము చే దెలియుండు.

తలంపులనెడి మనస్సనకు కెరటములు (అలలను) దృష్టాంతముగా చూపుట.

వాయుసహాయమ్ము వలనయాయగ్ని
యేయేవిధముజ్వాల నెసగంగగలదో
ఆరీతినేశ్వాస మనెడు వాయువున
కోరికలనియెడి గొప్పైనమనసు
పుట్టియు నా తలంపులనెడి మనసు

వట్టిపోవును శ్వాస వాయువుంగలసి
మనసుయు శ్వాసయు మరిబాయకుండ
అనయమ్ము వర్తించు సద్దానివలన
మనసునిల్చిన దేని మరుక్షణమ్మున నె
గొనకొని శ్వాసయుం గూడయాడదుగ
మనసుస్వభావమ్ము మరియే మియనగ
అనయము తలుపుల నందుచుండుటయె
అట్టిదామానసం బబ్ధియందునను
బుట్టెడియలలతో పోల్చియీక్రింద
దృష్టాంతముగ మేము తెలియపల్కెదము
స్పష్టమానద్దాన సర్వమ్ముతమకు
అనఘ. సంద్రపురీతి నదియెట్టిదనగ
వినుమయ్యవాయువు వీవనియపుడు
కొలనిలో జలమెట్లు కొంచెమేనియును
చలియింపదోయట్లె సంద్రమ్ముగూడ
చలనమ్మునందదు సత్యమీమాట
నిలచియుండగనైన నీరధియందు
సతము తరంగముల్ జనియించి వేగ
పతితమౌచుండు పత్రిని మేషమున
ఈరీతినుండుట కేమి హేతువన
వారిధిగొండలు వనభూజములును
పగృహాదులుగాని యేమియులేక
బాగుగ నెచ్చోట పరికించిగనిన
నొకయడ్డులేకుంట నుదధిపై సతము

అకలంక మైయొప్పి ఆనందమగుచు
వీచుచుండునుగాలి విపులమ్ముగాను
వీచికలంతట వేనవేలుగను
కదలకుండెడునబ్ధి గాలితాకునను
నుదయించి పైపైకి యుబుకుచునుండు
అటులనుండెడునట్టి అలలయందునను
చిటిచిటిబుడగలు చిన్నితుంపరలు
నురగలు మొదలుగా నుద్భవించుచును
త్వరితమ్ముగా నవి తరగలయందు
మరలలీనంబౌచు మఱుమాయమందు
తరగలు లీనమౌ తగవార్ధియందు
కదలకుండినయట్టి కడలియేరీతి
కదలియు నలలుగా గాలిచేలేచి
బుడగలు తుంపరల్ బుగ్గలు పెక్కు
పొడమెనో యారీతి పోల్చిచూడంగ
మొదలుబొడ్డునపుట్టి ముక్కుద్వారముల
వదలక వచ్చుచు శ్వాసయన్గాలి
సరగునబయటికి జనుదెంచి వెంట
హరియించుశ్వాసయు నరయనొక్కొకటి
జడధియందు తరంగ జాలమ్ములోన
బుడగలు తుంపరల్ బుగ్గలుపుట్టి
జాలమించుకలేక క్షణములోపలనె
లీలగా అలలలో లీనమైనట్లు
శ్వాసయు బయటికి జనుదెంచునపుడు

బైసిమాలినయట్టి భావముల్ చాల
నాభిప్రదేశమ్మునను శ్వాసతోడ
ప్రాభవంబందియు బయలుకువచ్చి
గణియింప తృటిమాత్ర కాలముండకయె
క్షణములోపల వినాశనమునుబొందు
మారుతరూపిమై మసలుమానసము
వారకబంధించు పద్ధతివినుడు
ఒక్కవల్మీకమ్ము నుండి సర్పమ్ము
చక్కగాబయటకు జనుదెంచుతరిని
అచ్చోట నెవరేని ఆగియుండినను
వచ్చినమనుజుని వైఖరియెల్ల
కలుగులోపలనుండి కడునేర్పుతోడ
తలను నిక్కించియు తాం బరీక్షించు
న్నాగమ్ములకుచెవుల్ నయనయుగ్మమ్ము
బాగుగానేకమై వరలుచునుండు
పురుషునిసర్పమ్ము పుట్టదాపునను
అరసినవెంటనే అరుగులోపలికి
మఱికొంత వేళకు మరలవచ్చియును
పురుషుడుండినయేని పుట్టలోజొచ్చు
పురుషుడు లేకున్న భుజగమందుండి
త్వరితమ్ముగాతాను బైటకుజనును
ఆవిధమ్ముగమీార లాత్మలోపలను
భావింపుడీనాభి వల్మీకమనియు
శ్వాసదలంపుడీ సర్పమ్మటంచు

భాసుర జీవుండు భావించిచూడ
మానసంబేయంచు మరువకయెపుడు
జ్ఞానవంతులరయు జగతిలోపలను
తక్కినవిషయముల్ తగుశ్రద్ధతోడ
గ్రక్కున రాజయోగంపు సారమను
పొత్తమామూలమ్ము పొందుగాచూచి
చిత్తమ్ములోతృప్తి చెందుడీబుధులు.

మనస్సనెడి మర్కటముయొక్క రహస్యార్థము.

మ్రానుపై కెక్కిన మర్కటంబెట్లు
ఆనందమునశాఖ లండెల్ల నెగిరి
పలుగంతులను వైచు భావమ్ముగలదొ
తలపంగనాలీల దైవమ్ముకూడ
తనువటంచనియెడి ధాత్రిజమందు
మనమనుకోతిని మసలంగజేసె
మానసంబనునట్టి మర్కటంబందు
తానొనర్చెడి పనుల్ తగవివరింతు
మానసంబనియెడు మర్కటమెన్న
ఆనందమునుబొంది యాత్మయసతిని

ముద్దుమాటలచేత మోదముంగూర్చి
హద్దుమీరిచరించు నాక్షణమందె
పద్దుకురానట్టి పల్కులుపల్కి
గద్దించుమరియును క్రౌర్యంబుబూని
పుత్రులమీదను పుత్రికలందు
పౌత్రులమిత్రుల బంధుగులందు
ఒకశాఖనుండి వేఱొక శాఖపైకి
ఒకనిమేషంబేని యూరకుండకయె
చపలత సతతమ్ము చరించునట్టి
కపిరీతి హృదయమ్ము కడుచంచలతను
క్షణముప్రేమించియు క్షణముకోపించు
గనలేదునిలుకడ గడియసేపైన
వ్యవహారముల న్యాయవ్యాపారములను
అవలోకన మొనర్చు నాసక్తితోడ
ధనధాన్యములయందు తనభూములందు
ఘనవాహనములందు కాంతలయందు
నాగవాసములందు నాట్యములందు
రాగమ్ములం దనురాగమ్మునంది
త్రుటికాలమేనియు స్థిరబుద్ధిలేక
తటుకునను విషయాంతరమున కరిగి
అలసటయనిమైన నాత్మ నెంచకయె
కలలురాని సుషుప్తి కాలమ్ముతప్ప
సర్వకాలములందు చపలతదాల్చి
పర్విడుమనమను వానరమెపుడు

అటులపర్విడుచున్న యట్టిమనంబు
ఘటియింపగావలె కదలకుండగను
అటులొనర్చితిమేని యాత్మయందునను
తటుకునలీనమా తద్ద్యయుమనము
ప్రకటిత శ్రీజీవబ్రహ్మైక్యమందు
సుకరమ్ముగా దీని శోధింపవచ్చు.

శ్వాస హంసమంత్రమును జపముచేయుట.

సకలజీవులలోన సర్వకాలముల
ప్రకటితమానట్టి శ్వాస వాయువును
అవనిపండితులెల్ల హంసయన్పేర
పరివిమలబుద్ధితో పల్కుచుండెదరు
నీలమేఘముబోలు నెమ్మనిచాయ
నాలుగుభుజములు నళిననేత్రములు
ధరియించివచ్చిన దైత్యారియైన
మురువుగ నాలుగు భుజములతోడ
ధవళిమనొప్పారు తనుకాంతితోడ
శివుడవతారమ్ము జేకొన్నవాని
తానుశరీరమ్ము దాల్చియుండుటను

మానక నాసికా మార్గమ్మునందు
మును తెల్పియున్నట్టి ముఖ్యమా "హంస"
కనవచ్చునయ్యావి కల్గకయున్న
ఆతండుహరుడైన హరియైననేమి
ప్రీతభావముతోడ వీక్షింతురతని
ఈహంసయేసుమ్మి యిల గణనాథు
డీహంసయేసుమ్మి యెరుగవిష్ణువును
యీహంసరూపుడే యెన్నగా శివుడు
యీహంసరూపుడే నెంచగా నాత్మ
మరియునీతడెచూవె మనుజులకెల్ల
గురువుగావర్తిల్లు కూర్పజ్ఞానమ్ము
సకలజంతువులందు చరియించునితడు
అకలంకమానట్టి యాత్మరూపమున
స్వప్రకాశుండును సాక్షిభూతుండు
సుప్రభావుండునౌ జ్యోతియీతండ
ఈవిశేషములెల్ల నెఱుగనెంచినను
జీవబ్రహ్మైక్యమ్ముచే దెలియుండు.

దేవాలయముయొక్క రహస్యార్థము.

లోకమ్మునన్ జనలోకమ్మునం దు
నేకుల కణుమాత్రి మీశ్వరభక్తి
యనునదియే లేక యనవరతమ్ము
ఘనభవాబ్ధినిమగ్ని కాలమ్ముపుచ్చి
యీషణాత్రియముల నీదులాడుచును
వేషభాషలయందె. వేడుకజూపి
అర్థార్థులై జీవ మారడిజేసి
వ్యర్థమౌచుండిరి పామరజనులు
అట్టివారలుముక్తి నందెడుకొఱకు
కట్టిరిపూర్వికుల్ కడు దేవళముల
శివకేశవాదులా జేజేలకెల్ల
వివిధరీతులతోడ విపులమౌభక్తి
దేవళమ్మునకేగు స్త్రీపురుషాళి
దైవమ్ముకల్పింప తగుభక్తితోడ
నారికేళఫలమ్ము నయమొప్పగాను
హారతికర్పూర మర్చకునకిడ
నారికేళఫలమ్ము నైవేద్యమొసగి
హారతివెలిగించు; నర్థులంతటను
చేతులుజోడించి చేతమ్ములలర
ప్రీతినీగతివారు వేడుకొందురుగ

"పుత్రసంతతిలేక పొగులుచున్నాడ
పాత్రుడీతండని పాలించినన్ను
సంతానమునొసంగ జాలితివేని
సంతోషమున నీకు స్వర్ణకిరీట
మును తెచ్చియర్పింతు భూరికృపాళు"
వనియొక్కడార్తుడై యాత్మభజించు
వేరొక్కడొండయు వేడెదరిటుల
"సారసౌశీల్యయౌ సత్కన్యనొండు
సౌందర్యవతి దెచ్చి సల్పు పెండిలిని
అందమౌపాదుకల్ అయ్య! నీకిత్తు
నేను బిద్యేవ్యాసు నీయేటనైన
మానకయురమున మణులతోగూర్చు
హారమొక్కటినీకు అర్పింపగలను
వారకనాభర్త వ్యాధియుంబోవ
నాకుగల్గినయట్టి నగలెల్ల స్వామి!
నీకుముడుపునిత్తు నిక్కమీమాట
అనియిట్లువారెల్ల రాయీశుజూచి
వినతులై వరముల వేడుచుండెదరు
ఆరాతివిగ్రహంబైన ఈశ్వరుడు
వారలతోనిట్లు పల్కునువినుడు
"మానవోత్తములార మనుపగా మిమ్ము
నేనిందునిలచితి నిక్కమీమాట
కానిమీరలునన్ను కాంక్షింపదగిన
జ్ఞానమ్మునడుగక స్వల్పమైనదియు

అనత్రికాలమునంద యంతరించునది
ఘనమైనదనుభ్రాంతి కాంక్షింతురకట
మీరలుహస్తముల్ మేళవించియును
కోరెడికోర్కెలో గూఢార్థమిపుడు
తెలియజెప్పెదమీకు తేటగాననుచు
పలుకంగదొడగెను భగవానుడిటుల
"కరములరెంటిని కలుపుభావమ్ము
యెఱుగుదురేమీర లేమియంచనిన
జీవాత్మపరమాత్మ జేర్చుమంచనెడి
భావమ్ముజూపుటే బాహువుల్ గూర్చ;
అరనిమేషములోన వ్యర్థమ్ముజెందు
వరములుకోరిన ఫలితమేముండు?
మీరుకోరినవాని మించువరమ్ము
లారయమీకిత్తు" ననుచు శ్రీపార్థ
సారథిపెరుమాళ్ళు సత్కృపపల్కు
తీరునువివరింతు తేటతెల్లముగ
"ఇదిగో! కనుండు నా యెడమహస్తమ్ము
వదలక నా వామపాదమ్ముజూపు
కనుక మీదృష్టిని కదలంగనీక
మునుకొని మత్పాదాంబురుహమ్ములందె
అనయమువీక్షించు చవ్యానిమఱచి
మనమునూరకయుంచే మార్గమ్మునచ్చె
యేతలంపులులేక యెల్ల వేళలను
ఆతతాభ్యాసమ్ము నాచరించండి

పార్థసారథియను ప్రఖ్యాతిగలిగి
వర్థిల్లువెల్పునై వదలక సతము
యోగసమాధిలో నుండియోజింప
వాగతీతానంద వార్ధిలో మునిగి
నిలచియుంటినియిట్లు నిలచిననన్ను
తిలకింపవచ్చెడి స్త్రీపురుషాళి
కేనుశిలారూప వృత్తితోనుంట
నానోటపల్కుట నయముగాకుంట
నాకుడిహస్త సంజ్ఞనుమీకుజూపి
వాకొందుమనంచని వాకుచ్చెనిటుల
"ఏనుశిలారూప మెట్లందినానో
బూనికమీమనమ్ముల నట్లెశిలగ
గావింపవలయును గావింతురేని
జీవస్వరూపులై చెలువొందుమిమ్ము
నాలోననైక్య మొనర్చుకోనేర్తు
నాలోననైక్యమై నందుకు మిగుల
సంతోషముననోట శంఖంబునునిచి
వింతగాపూరింతు విను" డంచుతెల్పు
యీవిధమ్మును మన కెఱుగంగజేయ
గా వాంఛ స్వామివిగ్రహమును పూర్వ
లోకహస్తమునశంఖ మొకహస్తమందు
ప్రకటితమ్ముగను చక్రమ్ముఘటించి
సృష్టించియుండిరి చిత్తమందెంచె
స్పష్టమౌబాగుగ భావమ్ములెల్ల

పరమాత్మయైయొప్పు పరమశివుండు
ధరపైనవతరించి తనహస్తమునను
అలఢమరుకమును హరిణమ్ముదాల్చి
తెలిపినయర్థమ్ము తేటతెల్లముగ
బాగుగ శ్రీజీవబ్రహ్మైక్యరాజ
యోగసారమ్మున నొప్పగా నైదు
వందల డెబ్బదినాల్గవపుట పఠింప
సందేహమునుదీరు సత్యమ్ముగాను
మరియొక్కతూరి యాపరమాత్మతాను
నరయంగ వేలుపై నటరాజుగాగ
భువిచిదంబరమన్న పుణ్యభూస్థలిని
నవతరించురహస్య మైదునూర్ల నెను
బది యారవపుటను పఠియింతురేని
విదితమౌమనసుకు విశదమ్ముగాను
అవలనాతడె శంకరాచార్యుడగుచు
నవతరించినరహస్యార్థమ్మునారు
వందలనలుబది పయి నెన్మిదిపుట
పొందుగసర్వమ్ము బోధింపబడియె
ఆపరమాత్మ మహావిష్ణువగుచు
పాన్పుగాశేషుని పైబవ్వళించి
అవతరించిన రహస్యార్థమ్ము నెల్ల
పరివిమల నెనిమిదివందల యేబ
దారవపుటగాంచి యుండుపఠింప
నారయగాచ్చు నంచితమ్ముగను

మరియొక్కతూరి యా పరమాత్మ తాను
అరయ విష్ణువుగాగ నవతరించియును
తననాభితలమున ధాతజన్మింప
గను జేసియుండిన క్రమము నెన్మిదియు
వందలయఱువది పయినాల్గవపుట
యందగాంచగనౌను; యా పరమాత్మ
ధరణిపై విష్ణ్వావతారంబుగాంచి
కరచతుష్టయమును గన్పింపజేయు
ననఘుమా యా రహస్యార్థమ్ము సర్వ
మును తొమ్మిదినూర్ల మూడవపుటను
కనిపరించిన తేటగా తోచెమీకు
మనుజులెల్లరునిట్టి మహితార్థములను
తెలిసివర్తించ యీ తీరుగా నెన్నొ
శిల్పలవిగ్రహముల జేయించె పూర్వ
లిపి శేషములెల్ల నెఱుగంగదలప
జీవబ్రహ్మైక్యమ్ముచే దెలియుండు.

బంధమోక్షములకు మనస్సే కారణము.

ఇలలోనమానవు లెల్లరిమనసు
పలుదెఱంగులుగాగ వర్తించుచుండు
పరిశుద్ధవంతమై వరలుకొందరికి
పరిశుద్ధహీనమై బరగుకొందరికి
లేశమేనిఫలమ్ము లేకుండునట్టి
ఆశలెల్లనువీడి ఆత్మస్వరూప
మందులయమ్ము జేయగజాలుమనసు
నందురుపరిశుద్ధ మైనట్టిదనుచు
ధనధాన్యములపుత్ర దారాదులందు
అనుపమవస్తు వాహనములయందు
మదినిగనుల్కొల్పి మమకారమూని
అదినాదియిదినాది యనుచుబంధముల
చిక్కిదుఃఖమ్ముల చేతనిత్యమ్ము
స్రుక్కునెడ నపరిశుద్ధమైనట్టి
మనసనియందు రీ మనసునుగూర్చి
వినుడింకవివరింతు విశదమ్ముగాగ
కనకమొక్కటియయ్యు కంకణమనుచు
ఘనకిరీటమని మకరకుండలమని
నానావిధమ్ముల నామరూపముల
బూనెనోయటులె యీభూమిమానవుల

మనము నానావిధమార్గమ్ములందు
చేనికోర్కెలెన్నియో సతమువాంఛించి
అనుభవింపగ నెంచే నద్ధానతిరిగి
జననముల్ మరణముల్ చాలకల్గెడిని
వారలుమనసులో వాంఛించేనటుల
ధారుణిజన్మించె తథ్యమ్ముగాను
చరరూపకంబగు సంసారమనెడి
తరువుకుబీజమై తగుమానసంబు;
పాపపుణ్యమ్ముల వగుసనందందు
ప్రాపుగా సర్వదా ప్రభవించేమనసు
మనసుకువేరుగా మనకుశత్రువులు
కనుగొనలేరంచు కడునమ్మకొనుడు
పసితనంబనియు యౌవనకాలమనియు
ముసలితనంబను మూడవస్థలను
అనుభవించకజన్మ లమితమ్ముగాంచి
మనుజులదుఃఖ నిమగ్నుల జేయు
మనమెకాలునిబాధ మ్రిందింపజేయు
మనమెతలంచేటి మఱచేట జేయు
మనమెజీవుడుకాగ మరియుజన్మించే
మనమెఘటించేను బంధమ్ములెన్నో
అలబుద్ధిచిత్త మహంకారములకు
దలపమనంబె ప్రధానమైయొప్ప
తగసత్వరాజస తామసములగు
త్రిగుణమ్ములకుపాదు తెలియనీమనమె

అరయజాగ్రత్త స్వప్నావస్థలందు
వెరవరినైనిల్చి విషయమ్ములందు
తలపులుకల్పించి తన్మయత్వమున
చలనమ్ముకల్గించే జాలుటీమనమె
అష్టదిక్పాలుర కలరుదుర్గకును
అష్టవసువుల కరయయీమనమె
కారణభూతమై గాత్రలునిక్కముగ
సారమసార విచారణజేసి
కొంతకాలము జ్ఞానకోవిదుజేయు
కొంతకాలముచాల కుటిలునిజేయు
మంచిదేయని చెడ్డమార్గమేయని గ్ర
హించకేవాంఛించు నెల్లకామ్యములు
దానిచేపనిలేక తిద్దయుందిరుగు
శ్వానమట్లిలసదా చరియించుచేచెందు
క్షణములో త్రిజగముల్ చరియింపనేర్చ
నణుమాత్రమైనతా నాయాసపడకె
మనమిట్లుల్ చరియింప మనుజులకెల్ల
జననమ్ముమరణమ్ము సంభవించెడిని
శారీరమనుగూటసర్వదాయుండు
ఆరయజీవాత్మ యనునట్టిచిలుక
అందులోశయనించి యన్నిశాస్త్రములు
నందరికిసిదెల్పు నత్యమ్ముతముగ
తనజన్మకేదియో తగినహేతువును
గనుగొనశక్తిని గాంచేనిమనసు

మరియొక్క పుట్టుకఁ ప్రభవించుమరియు
సరిగనుజీవాత్మ సాక్ష్యమీయంగ
చిత్తంబనుమనంబు చేకూడికొనియు
క్రొత్తశరీరపు గూటిలోచేర
మనసుజీవాత్మయు మారుతమందు
చేనుచుండులీనమై చేక్కఁగాకనుడు
మనసునుచిత్తంబు మరియుబుద్ధియును
అనుపమాహంకృతి నంతఃకరణ చ
తుష్టయంబనుచు బుధులో పల్కుచుంద్రు
స్పష్టముగావాని సందర్భములును
వినుపింతుమీరిప్డు వినుడుశ్రద్ధగను
మనసాకవస్తువుఁ స్మరియించుబుద్ధి
అదిమంచి దదిచెడ్డ దనిచెప్పుచుండు
తప్పపరిచిత్తంబు దానినిస్థిరత
గానొనర్చును యహంకారమ్మునంత
వానికర్మానుభవమ్ముగా కోప
కలితుజేసియు నధోగతిపాలుజేయ
కలుగునుజీవాత్మ కదలివేరొక్కఁ
తనువునకనువుగా తానుజన్మించు
గనుకనుమరణము గాంచువారలను
గనిశోకమందంగ కారణంబేమి
మనమునసంతోష మగ్నులైమీరు
యీవిశేషంబెల్ల నెఱుగంగనున్న
జీవబ్రహ్మైక్యమ్ముచే దెలియుండు.

"సోహం" మంత్రముయొక్క రహస్యార్థము.

విను శ్వాసయజ్ఞోపవీతమటంచు
అడరనూలంచును హంసయటంచు
పాదమటంచును ప్రాణంబటంచు
శోధింపగా బ్రహ్మసూత్రమటంచు
ఊపిరియంచనుచుండ్రు ధీమతులు
యీపేర్లనొప్పెడి యీశ్వాసనాభి
తలమునజన్మించి తాముక్కురంధ్ర
ములనుండి వెలికిని పోవుచుండునుగ
బుడగలుతుంపరల్ బుగ్గలునీట
పొడమి వెంటనె రిత్తపోవునప్పగిది
ఎందుకుకొఱగాని యిచ్ఛలెన్నేని
పొందుగా శ్వాసలో పుట్టినశించు
యీరీతికొఱగాని యిచ్ఛలేగాక
సారమైముక్ష్యావసరమైనవియును
శ్వాసలోనేపుట్టు శ్వాసలోపలికె
వాసిగా హంసోహ వాక్యంబుదలప
ఆశ్వాసలో సోహ మనుమంత్రజపము
శాశ్వతమ్ముగజేయు సరిగదినమ్ము
ఇరువదియొక్క వేయింటిమీద

అరయగ నారు నూర్లౌ శ్వాసలగును
ప్రకటిత శ్రీజీవబ్రహ్మైక్యమందు
అకలంకముగ జూచి యందునున్నట్టి
సోహంబ నెడిమంత్రసూక్ష్మముల్ రెండు
నూహించి శ్వాసతో నొప్పగా జేర్చి
జపియించుచున్నచో సర్వదా మిగుల
చపలత వెలుపల చరియించుమనసు
మంత్రమ్ము శ్వాసల మధ్యలో జిక్కి
మాంత్రికుచేతిలో ఫణియున్నరీతి
విడివడి చరియింప వీలు లేకుంట
అడగిమనుగగు తనంతట తానె
అనయమ్ము నెటు లేని అష్టదిక్కులకు
ఘనముగ పర్వెత్తగల్గు మనంబు
అలబ్రహ్మసూత్రమ్ము ననునట్టి నూలు
వలనను శ్వాసచే బంధించినంత
మనసట సోహమ్ము మంత్రమ్ము జపము
నొనరించు నెటులేని యొకకొంత సేపు
తరువాత, నిద్రించు తరిని బాలుండు
కరమునన్నట్టి కాయను విడుచు
పగిదిని సోహమ్ము మంత్రమ్ము విడిచి
తగ సుషుప్తి వహించు తను వెఱుంగకయె
అదియె హంసోహ రహస్యార్థమరయ
అదియె యగు శివోహ మని కూడ యనగ
అల శివోహమ్మున నర్థమేమనిన

అలికనేత్రుడనేనె యైతినంచేనుట
అనయమ్ము తాను శివోహంశివోహ
మనుమాత్రము నె తాను యశానోక్షోశివుడు
సోహంబనంగనే నగుదుబ్రహ్మాను శి
వోహంబనంగనే నగుదుశివుండ
నని యెడినోకయర్థ మరయయీరెండు
ఘనముగాబోధించె గావునవిాను
ఈవిశేషార్థమ్ము లెఱుగంగనున్న
జీవబ్రహ్మైక్యమ్ముచే దెలియుంకు.

పరమశివుఁడు రాజునకు ఉపదేశించుట.

జగతిజనులకెల్ల జన్మజన్మముల
నొగినొనరించు పుణ్యోదయమ్ము
వలనయీశ్వరభక్తి ప్రభవించుదాన
నిలుకడయాధ్యాన నిష్ఠయుకుదురు
ఆనిష్ఠచేయోగ మబ్బునుదాన
జ్ఞానమామోక్షంబు సంసిద్ధిగాంట్రు
యీపై విధిని మోక్ష మెలమిగాంచంగ
సోపానములునాల్గు జూపెట్టబడియె
పుణ్యమ్ములనుభేదములు కూడ కల వ
గణ్యమైవానిని కడుశ్రద్ధవినుము

చలివేంద్రియు తటాక సత్రముల్ నూతు
లాలయకనిర్మింతు రొకకొంతమంది
దేవాలయమ్ముప్రతిష్ఠలు తీర్థ
సేవలుకొందఱు సేయుచునుందు
రిదిచేసియుంటిని యింకనుగూడ
నదిచేయజాలెడ ననుచువారొనిన
మరుసటిపుట్టువ మహనీయగతుల
సిరిచిరాయువుబొంది చెల్వొందగలరు
కానిదానిని కామ్యకర్మంబటండ్రు
దానిచేజన్మముల్ తరుచుగాగల్గి
ఈశ్వరభక్తి జనింపగాబోదు
శాశ్వతానంద మోక్షముగాంచబడదు
పరమేశ్వరునిభక్తి ప్రభవించుటకును
వరుసగ (శ్రీ) జీవబ్రహ్మైక్యరాజ
యోగసారమ్మున నున్నసంగతుల
బాగుగప్రకటింతు పఠియింపుడీరు
తానొనర్చెడిసుకృతపుకార్యములకు
నానందదుఃఖంబు లందంగబోక
యెట్టివాంఛయు వహింపగాబోక
గట్టిగానిష్కార్య కర్మరుండగుచు
యీశ్వరప్రీతిగానే యొనరింప
యీశ్వరభక్తిఁబో నీపుణ్యమహిమ
లీనమైయారీతి లేశలేశమ్ము
జానుగారాబోవు జన్మజన్మముల

ఈశ్వరభక్తితా వృద్ధినిగని త
దీశ్వరభక్తిపై యిచ్చనశించి
తనుపరిమెట్టగు ధ్యానంపునిష్ఠ
కుదిరియు నద్దాన కొంతకాలంబు
నిష్కామ్యకర్ముఁడై నిఖిలపుణ్యములు
నిష్కళంకాత్మతో నిరతమ్ము జేయ
ఆపుణ్యమహిమమ్ము నాధ్యాననిష్ఠ
ప్రాపుగ నభివృద్ధి బడయంగ జేసి
ధ్యాననిష్ఠనుబుద్ధి తరలంగ జేసి
దానిపై మెట్టయి దనరుయోగమ్ము
నందున జేర్చియు నటునిల్చియుండి
పొందుగా నిష్కామ్యబుద్ధితోడుతను
పున్నెముల్ జేయ నాపుణ్యంపుమహిమ
తిన్నగాయోగ మందేబుద్ధిపండి
అటుపయిమిగుల బ్రహ్మానంద మొసగి
పటుతరశక్తియా ప్రబలుజ్ఞానమును
పొందఁజేనున్నాఁడు మోక్షమానదియె
సందేహమావంత జనదువహింప;
యోగసంసిద్ధుఁడై యొప్పెడునట్టి
యోగీంద్రునకు కర్మమున్న శేషించి
అనుభవించుటకుగా నాకర్మఫలము
జనియింపగావలె జగతిలోపలను
ఇందుకుదృష్టాంత మీగ్రంథకర్త
ముందుజెప్పవినుండు మోదమ్ముతోడ

మునుపాకపురుషుండు భువినిజన్మించి
ఘనయోగసిద్ధిని గాంచియుండియును
తనకర్మశేషమ్ము తరుగకయుంట
అనుభవించుటకునై యాయోగదేహ
మునువీడిరాజుగా బుట్టిపదేండ్లు
జనులనుపాలించి జ్ఞానమీశ్వరుని
వలననుబడసియు ప్రారబ్ధముడుప
వలసియుంటనుతాను వదలిదేహమ్ము
పుట్టుకగాంచియు భూభర్తయింట
పట్టాభిషేకుడై ప్రజలనందఱను
తొమ్మిదిన్నరయేండ్లు గోపమ్ములేక
నెమ్మదిపాలించె నేర్పుమీరగను
భూపతి యుపదేశమునుపొందుతరి స
మీపించియార్నెలల్ మితిమాత్రముంట
ఆక్షితీశ్వరు హృదయాబ్జమ్మునందు
సాక్షిభూతుండౌచు చరియించునాత్మ
కర్మానుసారియై కల్గుబుద్ధియను
ధర్మమ్మురీతిగా ధాత్రీశునకును
పలుకబోయెడురీతి భావజాలమ్ము
పొలుపొందగా తాను పుట్టింపదొడగె
"ఇంచుమించు బదేడు లేలితిభూమి
యెంచిచూచినక్రొత్త యెఱుగరాదాయె
చేసినపనులనే చేయుటలాయె
మీసమ్ము సుఖమిందు వెదకినలేదు

పరమశివుఁడు రాజునకు నుపదేశించుట.

"మనసునిల్పుమటన్న మాటయానిజము
కానరింతునటులింక నుత్సాహినగుచు"
అనియెంచి యాభూపుఁడాక్షణమ్ముననె
కనుమోడ్చిమతి నిల్పికదలకనిల్చె
ప్రభునివైఖరినెల్ల పరికించుచుండి
సభలోనసచివులు సామంతనృపులు
పలువురుసభ్యులు పండితవరులు
బలియింపకుండిరి శ్రద్ధతోడుతను
అప్పుడుమధ్యాహ్నపూట నందరును
తప్పనిసరిగాఁగ తమగేహములకు
ఆకలిదప్పుల కాఁగఁగాలేక
భూకాంతువిడనాడి పోయిరితుదకు
మరలవెంటనె రాజమండపమ్మునకు
పురిగల్గుప్రజలెల్ల పోయికన్గొనిరి
మానవనాథుని మాపటిదనుక
గానియాభూపతి కనువిప్పఁడాయె
ప్రొద్దుపోవుటచేత పురివారలెల్ల
నిద్దురబాధచే నిలువగాలేక
తరలిపోయిరి చూనె తమగేహములకు
ఎరుగమీయద్భుతం బెన్నఁడంచనుచు
ఎనిమిదిదినసంబు లీరీతిగాను
మనుజేశ్వరుడుచూచి మాటాడకుంట
సచివు లుద్యోగులు స్వాంతమ్మునందు
రచియించుటెట్లు లీరాజ్యపాలనము

అనుకూలముగనాకు నతడుపదేశ
మును సేయలేనిచో పొందునుశిక్ష''
అచ్చోటలందుండు నట్టిపండితులు
హెచ్చుగశిష్యుల నేలుదేశికులు
విచ్చి లేఖలనంత వీక్షించితాము
ఇచ్చునేరాజ్యార్ధ మేబుధుండైన
వచ్చినచెడురీతి వానికిదయను
యిచ్చిన నుపదేశ మెంతవీరిడియో
అనియిట్టులెల్లిదం బాడి యానృపుని
జననెంచి తమలో ప్రసంగించిరిటుల
చూచితిగాలేఖ సుజ్ఞావధాని
నాచేవచూపింతు నరనాధుకడను
మంత్రమ్ములందెల్ల మహిమకలట్టి
మంత్రమ్ము శ్రీరామ మంత్రమ్ము నేర్తు
అదిరాజునకుజెప్పి యర్ధరాజ్యంబు
ముదమునగొనివత్తు పోయెదనిపుడ
అనిపల్కియొకడేగ నా రాజుపురికి
జనపతిజాబును చదివి వేగొకడు
ఇట్టివెఱ్ఱులుగూడ యీపృథ్విలోన
పుట్టుచునుందు రే బుద్ధిజాడ్యమున
ప్రియశిష్యసంఖ్యమ్ము వెనువెంటరాగ
రయమున నేనేగి రాజన్యుకడకు
అరుదైనసోహమం చనియెడునట్టి
వరమంత్రమునుజెప్పి ప్రభువొసంగగను

అర్ధరాజ్యమ్మొసఁగెదనని యేగ వేగ
అర్థార్థులై యిట్టు లగణితమ్ముగను
రా దొడంగిరిబుధుల్ రాజేంద్రుపురికి
యేదో సమోయుంట నీరీతి తాము
ఆ రాజుచే శిక్ష లందునట్లుగను
వారికివిధి వ్రాసియుండుటను
వెనుకజన్మములోన పృథ్వీశుఁడరయు
ఘనయోగియైయుండి కర్మశేషమున
జననాథుఁడై పుట్ట జాలెనుగాక
మునియోగిజన్మమ్ము బొందకమున్నె
పూనికతారకమును సోహమాది
మానితంబులునైన మంత్రజాలమ్ము
నెఱిఁగి సిద్ధియొనర్ప నేర్పునజపము
పరిపక్వమైదాని పైనిమెట్టైన
యోగమ్మునర్ప నృపుఁ డుండుటకతన
రాగమందక మంత్రరాజిపై నతఁడు
ధీరుఁడై మంత్రోపదేశమ్ము తనకు
కోరిసేయఁగవచ్చి కూర్చున్నజనుల
క్షణమాత్రమున మంత్రశాస్త్రమ్మునందు
తనబుద్ధిచాతుర్యతను జూపి గెల్చి
కక్షనుబూని తా కనికరముడిగి
శిక్షించివారల చెరసాలనుంచె
మనసునిల్పిన యోగి మంత్రమ్ములందు

ననురాగమునుజూప డణుమాత్రమైన
పలుకులు వేయేల పలు తెరంగులగు
తలపుల నేకాగ్రతను నిల్ప నెఱుగ
బాగుగా శ్రీజీవబ్రహ్మైక్యరాజ
యోగసారమున గురూపదేశముగ
చెప్పియుండినయట్టి శ్రీరామమంత్ర
మొప్పైనసోహమ్ము నుత్సాహియగుచు
జపమనుదినమును సలుపుచురాగ
చపలముడిగిబుద్ధి చక్కగా నిలుచు
శ్రిమను నేకాగ్రత సాధించి పిదప
నమనస్కయోగమ్ము నందంగవలయు
మనసునిల్పుటకునై మంత్రజపమ్ము
మునుజెప్పినవిగాని పూనికజపింప
మ్మటుమాయమైపోవు మనసుసాధనను
అటువంటిస్థితియె సుమ్మనుపమపదవి
నృపతియై ధరను జన్మించినయోగి
కుపదేశమునుసేయ నోపెడివాడు
అలయోగమునకన్న నధికమ్ము నగుచు.
పొలుపారుజ్ఞానమ్ము పొందగావలయు
జరుగనిచోనట్లు జగదీశ్వరుండు
గురురూపమునవచ్చి కూరిమితోడ
జ్ఞానోపదేశమ్ము సలుపగావలయు
కానయీశుడె నేడు కౌతుకమడర
గురువుగ జనుదెంచి క్షోణీశునకును

తిరమగుజ్ఞానోపదేశమ్ము సేయు
యుపదేశ మొనరించు నూహతోడుతను
చపలురై వచ్చిన శాస్త్రపండితుల
మతిమంతుడై క్షణ మాత్రమునంద
క్షితిపతి యోడించి చెరసాలకనిపి
తరణిక్రుంకుట జేసి తా సభవీడి
అరిగెను నిదురింప నంతిపురముకు
మరుసటియుదయమ్మె మానవేంద్రునకు
గురునుపదేశమ్ము కూడగానుంట
అరుణోదయమునంద హర్షతలేచి
కరణీయములనెల్ల గ్రక్కునదీర్చి
పెద్దలతోఁగూడి పేరోలగమున
గద్దెనెక్కి వెలింగె క్ష్మాతలేంద్రుండు
నొకడుధరించిన యొడలదుస్తులకు
సెకదాకిమండిన చిత్తసంక్షోభ
మంది జలమ్ముకై యారాటమిటుల
పొందునో యారీతి భూపాలమణియు
మోక్షార్థియై గురుపుంగవుకొరకు
వీక్షించుచుండె తా విపరీతవాంఛ
గురువునకై కొంత కుందుచుసతము
హరహరయనిమూర్ఛ నందుచునుండు
దౌవారికులతోడ ధాత్రీశ్వరుండు
యీవిధమ్ముగనాజ్ఞ నిచ్చియునుండె
"దిసమొలవాడైన తిక్కవాడైన

పసిబాలకుండైన పైత్యరోగమున
శ్రమజెందువాడైన చండాలుడైన
మముజూడజనుదెంచు మనుజులనెల్ల
పనుపుడిలోనికి వారింపజనదు"
ప్రభువాజ్ఞనుండిరి ద్వారపాలకులు
సభలోన నారాజు చక్కగూర్చుండె
కొలువుకూటమునందు కూర్చున్నవారు
పలుకకయుండిరి భాషించుటుడిగి
ఆవిభుడుపదేశమగు తరియవ్యె
ఈవిధంబెరుగక హృదిగుందుసతడు
పరమేశ్వరుండంత భక్తునిదరికి
శిరమున పేలికల్ చేరిచిచుట్టి
పిచ్చివాడనియెంచి ప్రేక్షకుల్ నవ్వ
వచ్చిచాలని గోచిపాతనుదాల్చి
వికృతిరూపముతోడ వేయకుడెంచు
నకలంకుజగదీశు నాదరబుద్ధి
నెదురేగిగొని తేర నిచ్చజనింప
ముదముననాసనమును వీడినిలువ
మాయవేషముగొన్న మన్మథాంతకుడు
ఆయెడ దక్షిణహస్తమ్మునెత్తి
నిలబడుమనియేగె నిమిషమాత్రమున
పలుకకమాయమై ప్రజజూచుచుండ
శ్రీకంఠువాక్యముల్ చెవిబడినంత
భూకాంతుడీరీతిబుద్ధిలో దలచె

జీవ బ్రహ్మైక్యసార మంజరీ ద్విపద.

భూవిభువిడనాడి పొలుపారననుచు
సవిధమ్ముగవార లెట్టకేలకును
చింతించిరూఢిని చేసిరంతటను
"ఎంతకాలంబైన నిట్టుల వేచి
యుండినచోరాజ్య మూడునుగాన
బెండునువడకుండ బీరమ్ముతోడ
పతిశిఖాయంగుళి బడసియుమనము
ధృతిభూతములనేల తెల్వియరాజమ్ము"
జరిపిరాతీరున సచివోత్తములును
వరుసగా పండ్రెండు వర్షముల్ దనుక
ఆ నృపాలవరేణ్యు డానాటి కేని
కానడు కనువిచ్చి ఘనయోగమహిమ
ముందుచెప్పెడునట్టి ముఖ్యసంగతుల
స్పందంబుగామీర లరసెద రేని
బాగుగా (శ్రీ) జీవ బ్రహ్మైక్యరాజ
యోగసారమునందు నుండుగన్గొనుడి.

జనకమహారాజు రాజ్యపరిపాలనము.

జలజపత్రస్థమా జలబిందువెటుల
నిలుచునంటకయట్ల నృపతిజనకుడు
మనమునునిల్పియు మహినేలినటుల
జనసంఘమెల్ల నాశాపాశమునను
కట్టువడకయుండి కార్యజాలమ్ము
దిట్టమైయొనరించు తీరునీకింగ
పలుకబోయెడిదాని పాటించిమీరు
మెలగినజ్ఞానులై మేలునందెదరు
జనకమహారాజు సత్సభాస్థలిని
ఘనమైననవరత్న ఖచితసింహాస
నముననాసీనుడై న్యాయమార్గమున
శ్రీమనాకపాలించు సమయమ్ములంద
తానొనర్చెడిపనుల్ తప్పకుండుటకు
పూనిజాగ్రదవస్థ బుద్ధిజొన్పియును
పనులెల్లముగియించి భవనమ్మునకును
జనువేళఘనయోగి జనకభూవరుడు
తనబుద్ధికితరంబు తలపురానీక
జనుచున్ననిలుచున్న శయనించియున్న
ఆకాశరూపమా నాత్మయందునను
భూకాంతుడైక్యమ్ము పొందించిబుద్ధి
అనిశమ్మునుసమాధి యందుననిలచి

జీవ బ్రహ్మైక్యసార మంజరీ ద్విపద.

మొనసి బ్రహ్మానంద మునఁ జొక్కుచుండు
జనకుని మదిలోన సంకల్ప మెప్పుడు
జనియించు వ్యవహార సరణిని గూర్చి
అపుడా సమాధియు నౌనదృశ్యంబు
నృపుడంత రాజ్యమ్ము నిష్ఠమై నేలు
మరల కొల్వును మాని మరలి గేహమున
కరుదెంచి బ్రహ్మమున ద్వైక్యమ్మునందు
మనసు మాయము జేయు మర్మజ్ఞుడైన
జనకుండు నమనస్క సరణి నిత్యంబు
అవికారుడై నిల్వ నౌగాక తనకు
తవిలె రాజ్యాపేక్ష దగునె చరింప?
అనికొంద ఱకు సంశయము గల్గనొప్ప
నని యెంచి కారణ మందుల కెదియొ
నిచట్ల నే తెలియంగ నీగ్రంథకర్త
రచియించె చూడుడీ శ్రద్ధతో దుతెను
జనకభూపతి పూర్వజన్మమ్ములందు
నొనరించుచును వచ్చి యుండినయట్టి
నిజకర్మ శేషమ్ము నిలచియుండుటను
ప్రజల పాలించెడి ప్రభువై జనించె
ఇంగువ పిడతలో నించుకయంత
ఇంగువ లేకయే యెట్టిరీతిగను
వాసించియును నగ్ని వైచినవెంట
బాసిపోయియునందు పరిమళ మెల్ల
పిడతయు నూత్నమా విధముగా దోప

జనకమహారాజు రాజ్యపరిపాలనము.

బడియొటురీతిగా ప్రాణులయొక్క
సంచితమాకర్మ సంక్షీణమయ్యె
నించుకశేషించు నింగువపిడత
నొకయింతమాత్ర ముండకయున్న
ప్రకటితంబగుచుండు పరిమళమట్లు
తనకర్మశేషత తనువునుదాల్చి
తనువుదాల్చినమీద తాంమాయంబడక
తెలివినివిడనాడి దేహవాసనను
కలకర్మశేషమ్ము కాలిచివైచి
పొందజాలునుగాని మోక్షపదమ్ము
ముందుగపొందడు ముక్తినెవ్వండు
అలమోక్షపదమున కర్థమేమనిన
కలబంధములదుల్చి కడనునిల్చుటయె
అణుమాత్రమగువాశ యందుజిక్కినను
కనలేరుముక్తి నిక్కమ్ముగానెవరు
కానశేషించియు కర్మనిల్చినను
మానసమమనస్క మార్గమ్మునందు
నిరతమ్మునిలువదు నిశ్శేషముగను
దొరకొన్నతనకర్మ తూలెడిదనుక
జనకభూపతియిట్లు జరిపిజీవితము
మునుకర్మశేషమ్ము ముగిసినపిదప
తివిరిసుజ్ఞానమ్ము తెలిసిసాధించి
భవబంధమునుబాసి బ్రహ్మమైనిలచె
జనకుండుతనపూర్వ జన్మమ్మునందు

ఘనయోగిమాత్రమై జ్ఞానసంసిద్ధి
గనలేక ప్రారబ్ధ కర్మ శేషింప
జనియించిజగతిలో జనకుడన్ పేర
శేషితకర్మమ్ము క్షీణించుదనుక
పోషించెప్రజనెల్ల భూపాలుడగుచు
జనులనుపాలించు జనకుడొక్కపుడు
తనకుతానై నిల్చు దగకొంతసేపు
జనకపృథ్వీశుని చరితంబునెల్ల
ఘనపండితులనుండి గ్రహియించినంత
తెలియులకై మీకు తేటమాటలను
పలికితినిమిందున పఠియింపుడయ్య
పరమాణువాదిగా పరమేష్ఠివరకు
అరయంగజగము మాయావృతంబగుట
జ్ఞానంబెరుంగక సలజీవులును
మానకపలుమారు మహిని జన్మించి
పెరిగి దేహమువీడి వెడలుచుతుదకు
యెరుకయించుకగల్గ నెల్లకార్యముల
నమలుడై పరమేశ్వరార్పణమంచు
భ్రమవీడిసల్పిన కర్మముగామాయ
హరియింపసంచిత మదియంతరించి
పరమార్థవస్తువు బడయంగజాలి
పరయోగియై కర్మబంధమ్మువీడి
నిరుపమబ్రహ్మమై నిల్చునుకడకు
స్త్రీపురుషాదులు జీవితమందు

నాపుత్రపౌత్రులు నాభార్యయనుచు
మోహసాగరమందు మున్గితేలుచును
దేహమ్మెతామని తెలియకతలచి
తనువువారంగెడి తరుణమ్మునందు
మనమునచింతింప మహినితా మరల
మోహబీజమునెడు మొలకయెత్తగను
దేహియామోహమ్ము దీర్చుకొనంగ
తనకర్మశేషమ్ము దగ్ధమౌదనుక
జనదుమోహమువీడి జనులనెవ్వరిని
పరమేశతుల్యుడై భాసిల్లుచున్న
పురుషుండుతనకర్మ పోనాడకున్న
పొడముచుపెరుగుచు పొలియుచునుండు
పుడమినినిజకర్మ బూదియౌదనుక
సోదరీమణులార సోదరులార
మోదఖేదమ్ముల మునిగితేలకుడి
తామరాకుననీరు తగులకయుండ
నేమాడ్కినిల్చునో యెరిగిమీరలును
సల్పుచునుండియు సర్వకార్యముల
నిల్పగావలెబుద్ధి నిస్సంగముగను
ఆశలక్రమమున హరియింపజేసి
లేశమ్ముమోహమ్ము లేకమెలంగ
నవివేకకృతకర్మ నంతరించుటను
భవబంధమునువీడి బ్రహ్మమైవెలుగు
కనుక తా మత్యాశ కలగుండువడక

కనువారలకుమాత్రి కన్పించుచటుల
ఆశవీడెదరేని అంతరంగమున
పాశబంధమువీడి బడయనౌముక్తి
తక్కినవిషయముల్ తగనెఱుంగుటకు
మిక్కిలిశ్రద్ధతో మీరుపఠింప
బాగుగా శ్రీజీవబ్రహ్మైక్యరాజ
యోగమ్మునందున నుండుగన్గొనుడి.

పరమశివుఁడు తెల్లని శరీరమునుధరించి చూపిన రహస్యార్థము.

పురుషపుంగవులార భుజగభూషణుడు
ధరియించిచరియించు ధవళదేహమును
శ్వేతకాంతులపైకి చిమ్మెడునట్టి
భాతిరేఖలుమూడు ముఖమునదాల్చు
దీనిరహస్యమ్ము దెల్పభక్తులకు
తానిట్టిరూపమ్ము దాల్చెనుశివుడు
యిట్టియవతారమ్ము నెత్తనీశ్వరుడు
యెట్టిహేతువొదాని నిందుజెప్పెదము
మదిలోన మాయయు మర్మంబులేక
సదమలవృత్తితో సర్వకాలముల

మెట్టితలంపుల హృదయమ్మునందు
పట్టగానీయక స్ఫటికంపుఖాతి
నిర్మలమౌబుద్ధి నిల్వనౌననెడి
ధర్మంబుబోధింప ధవళదేహమ్ము
పరమేశ్వరుడుదాల్చి ప్రజలకందరకు
ధరపైన తరుణిపై ధనములపైన
మూడింటనాశల బొందకుడనుచు
మూడు రేకలబూది మొగమునదాల్చి
పేరిమితోదెల్పు విశ్వేశ్వరుండు
ఘోరహస్యార్థమ్ము నెఱిగిమీరెల్ల
ఆరామగేహాదు లందున నాశ
దారాసుతాళిపై తరుగనియాశ
కనకంబుపైనను కడలేనియ్యాశ
అనుమూడురీతుల నాశలనుడుగ
ఘనమా నహంకార కామ్యమ్ముమాయ
లనుమూడుమలములు హరియించియతడు
చరియించునేనియు జ్ఞానయోగమున
పరిశుద్ధుడైతాన బ్రహ్మమైవెలుగు
యీతీరు తెల్పుట కీశుండునుదుట
భూతిరేఖలుదాల్చు పోడిమినెరిగి
ఆశాత్రయంబుల నణచెడివారు
యీశునికరుణ నార్జించిజ్ఞానమ్ము
వాయంగకర్మముల్ భవబంధముడిగి
ఆయీశ్వరునియందు నైక్యమయ్యెదరు

కపటియై బూదిని కాయమందలమి
జపతపమ్ములొనర్ప సఫలమ్ముకాదు
భూతిరేఖలుమూడు ముఖమునందునను
ప్రీతమ్మునకుగూడ పెట్టుటయెల్ల
తెలిగినవిషయంబ యేమిదియనిన
ధరణిలో మరలను తాపుట్టినపుడు
ఆశాత్రయముగెల్చి అజ్ఞానముడిగి
కౌశలమ్మునముక్తి గాంచుమీ యనెడి
అనుపమసద్బోధ నాశవమ్మునకు
నొనరించుభావమా నూహించిచూడ
నిర్మలబుద్ధితో నేదెల్పినట్టి
ధర్మమ్ములనెఱింగి తగినట్లుమెలగి
కర్మబంధములెల్ల ఖండించివైచి
మర్మజ్ఞులై జ్ఞానమార్గమ్ముగనుడి
పరమభక్తినిదీని పఠియించువారు
సిరియుసంపదగల్గి చెలువొందునట్లు
లోకాంబరేశుడే యెల్లవేళలను
ప్రాకటమ్ముగుప్రేమ రక్షించుగాత!

ఓమ్ తత్సత్.

శ్రీ జీవ బ్రహ్మైక్య రాజయోగసార మంజరీ ద్విపద
సంపూర్ణము.

శ్రీ పరమహంస సచ్చిదానంద యోగీశ్వరులవారి అద్భుతమహిమను,

14 th మిలటరీ నక్కమిషర్ ఆఫీసరు

దాస శ్రీ కృష్ణస్వామి నాయనివారి తృతీయపుత్రుడగు,

ాగవత శిఖామణియగు-దుర్గాచల దాసు బాగడుచున్నారు.

రాగం కనడా - తాళం ఆది.

ప॥ సద్గురు సచ్చిదా నందయోగులవారి

అ॥ చరణకమలముల సేవించెడి ♦ గురు;

సాధుజనావళి రాయా♦గురూజన♦సాధుజనావళి

రాయా॥ సద్గురు॥

చరణములు.

ఆనందధీర పరాత్పర ఆర్యా

అచలభావ సంపూర్ణ విధేయా;

సాధు జనావళి రాయా ♦ గురూజన సాధుజనావళి

రాయా॥ సద్గుర

సాధుబృంధ సౌభాగ్యసుశీలా

సాధు జీవ దయాపరరాయా;

సాధుజనావళి రాయా ♦ గురూజన సాధుజనావళి

రాయా॥

ఘన బండ్రెండు వత్సరముల సాధన
మనమున మానస పూజ యొనర్చిన;
సాధుజనావళి ♦ రాయా గురూజన సాధుజనావళి
రాయా॥ సద్గురు॥

పారమార్థికాధారము చేకొని
పతితులనేలెడు పావనరాయా;
సాధుజనావళి రాయా ♦ గురూజన సాధుజనావళి
రాయా॥ సద్గురు॥

కడప గడికోటను కరుణతో నెలకొని
బుడమిని యోగసమాధిలో నిండిన;
సాధుజనావళి రాయా ♦ గురూజన ♦ సాధుజనావళి
రాయా॥ సద్గురు॥

దివ్యదేశ సంచారము చేకొని
దీనుల నేలిన దివ్య సుజ్ఞానీ;
సాధుజనావళి రాయా ♦ గురూజన ♦ సాధుజనావళి
రాయా॥ సద్గురు॥

అభయమన్న వారల చేవిడువక
యఘములుబాపి యోగంబున నిల్పిన;
సాధుజనావళి రాయా ♦ గురూజన ♦ సాధుజనావళి
రాయా॥ సద్గురు॥

ఆనందనిలయా అద్భుతరాయా
ఆంధ్రదేశ యోగామృత మొసగిన;
సాధుజనావళి రాయా ♦ గురూజన ♦ సాధుజనావళి
రాయా॥ సద్గురు॥